అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక: డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:
93962 18955

సంపుటి : 17 సంచిక : 294 | 05-12-2025 శుక్రవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## బాలు విగ్రహాన్ని
# అడ్డుకోవడం దారుణం

- రోశయ్య, బాలసుబ్రమణ్యం ఒకప్రాంతం వారు కాదు
- బిఆర్ఎస్ సెంటిమెంట్ రాజకీయాలు ఆపాలి
- రోశయ్య వర్ధంతి సభలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

తెలంగాణ సెంటిమెంట్‌తో భారత రాష్ట్ర సమితి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదనిమహేష్ కు మార్ గౌడ్ అన్నారు. నగరంలోని రవీంద్ర భారతిలో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభలో మహేష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు.

వార్త 2లో

## ఆదిలాబాద్‌కు
# వరాల జల్లు

- ఎయిర్‌పోర్టు నిర్మించి..పరిశ్రమలు రప్పిస్తాం
- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ
- సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన
- ఆదిలాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి

ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు.





వార్త 2లో



## కోతుల సమస్యతో రైతుల పరేషాన్

- జాతీయ సమస్యగా గుర్తించి చర్యలు తీసుకోవాలి
- లోక్‌సభలో ప్రస్తావించిన బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

వార్త 2లో

## హిల్ట్ పాలసీ పేరుతో భారీ
# భూకుంభకోణం

- పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెట్టే కుట్రలు
- బిఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం
- ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు
- జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించన కెటిఆర్

2 లో..



2



## సుప్రీంలో రాహుల్ గాంధీకి ఊరట

- భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసు
- ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేసిన సుప్రీం

## హిడ్మాది బూటకపు
# ఎన్‌కౌంటర్

- హిడ్మాతో పాటు శంకర్‌లకు చిత్రహింసలు
- చికిత్స కోసం విజయవాడకు వెళితే పట్టుకుని కాల్చివేత
- దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ ప్రకటన

విశాఖపట్టణం, అక్షరకలం ప్రతినిధి

మావోయిస్టు కీలక నేత హిడ్మా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ మరో సంచలన లేఖను విడుదల చేసింది. హిడ్మాది పూర్తిగా బూటకపు ఎన్‌కౌంటర్ అంటూ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ పేరుతో లేఖ విడుదలైంది. హిడ్మాతో పాటు శంకర్లను పట్టుకుని చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన కొందరు కలప వ్యాపారుల ద్రోహం వల్లనే వీళ్ళు దొరికిపోయారని మండిపడ్డారు. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, శంకర్లు చికిత్స కోసం విజయవాడకు వెళ్లినట్లు చెప్పారు. కలప వ్యాపారులతో కలిసి విజయవాడకు వెళితే వాళ్ళని పట్టుకున్నారన్నారు. వారం రోజుల పాటు చిత్రహింసలకు గురిచేసి ఆంధ్రా పోలీసులు చంపేశారని ఆరోపించారు. హిడ్మా, శంకర్ల ఎన్‌కౌంటర్లపై సమగ్ర దర్యాప్తు చేయాలని దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రతినిధి వికల్ప్ లేఖలో స్పష్టం చేశారు. కాగా.. గత నెలలో (నవంబర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగిన విషయం తెలిసిందే. నవంబర్ 18న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావో కీలక నేత హిడ్మాతో పాటు ఆయన భార్య, పలువురు అనుచరులు హతమవ్వగా, నవంబర్ 19న జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ శంకర్ సహా ఆరుగురు మృతి చెందారు. ఈ రెండు ఎన్‌కౌంటర్లలో మొత్తం 13 మంది మావోయిస్టులు హతమయ్యారు.

## నేవీ డే సందర్భంగా మోడీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి



భారత నేవీ డే సందర్భంగా ప్రధాని మోడీ నావికాదళ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ' భారత నావికాదళంలోని సిబ్బంది అందరికి నావికాదళ దినోత్సవ శుభాకాంక్షలు. మన నావికాదళం అసాధారణ ధైర్యం, దృఢ సంకల్పానికి పర్యాయపదం. వారు మన తీరాలను కాపాడుతారు. మన సముద్ర ప్రయోజనాలను కాపాడుతారు. ఇటీవలి సంవత్సరాలలో, మన నావికాదళం స్వావలంబన, ఆధునీకరణపై దృష్టి పెట్టింది. ఇది మన భద్రతను మెరుగుపరిచింది.' అని పోస్టులో పేర్కొన్నారు.

2



## మరింతగా రూపాయి పతనం

# సైబర్ నేరగాళ్ల షాక్

## పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లు హ్యాక్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

:తెలంగాణ పోలీసులకు సైబర్ నేరగాళ్లు షాకిచ్చారు. ఇటీవలే హైకోర్టు వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసిన సైబర్ క్రిమినల్స్.. తాజాగా రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ వెబ్‌సైట్లను పనిచేయకుండా చేశారు. దీంతో గద పది రోజులుగా రెండు కమిషనరేట్ల వెబ్‌సైట్లు పూర్తిగా నిలిచిపోయాయి. వీటిలోకి మాల్‌వేర్ చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వెబ్‌సైట్లను క్లిక్ చేస్తే అధికారిక సమాచారానికి బదులుగా గేమింగ్ సైట్లకు రీడైరెక్ట్ అవుతున్నట్లు గుర్తించారు. దీంతో సర్వర్లను డౌన్ చేసి వాటిని నిర్వహిస్తున్న ఎన్ఐసీకి సమాచారం అందించారు. సమస్యను పరిష్కరించేందుకు రెండు కమిషనరేట్లలోని ఐటీ బృందాలు యత్నిస్తున్నాయి. వెబ్‌సైట్ల



పునరుద్ధరణకు ఎన్ఐసీ పర్యవేక్షణలో ప్రతినిధులు పనిచేస్తు న్నారు. రెండు కమిషనరేట్ల పోలీస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేస్తున్నారు. మళ్లీ హ్యాకింగ్ కాకుండా అధునాతన ÷ర్‌వాల్స్ ఆడిట్ చేస్తున్నారు. ఆడిహ్యాకింగ్‌కు కారణమైన ముఠాలను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయం చేస్తూ సర్వర్‌ల భద్రతను బలోపేతం చేసే పనిలో నిమగ్నమ య్యారు.

# హిల్ట్ పాలసీ పేరుతో భారీ భూ కుంభకోణం

### పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెట్టే కుట్రలు

### బిఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం

### ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు

### జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించన కెటిఆర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడుతున్నది బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ఆరోపించారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని చెప్పారు.




కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిర్ధారణ జరగాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ అంశాన్ని బీఆర్ఎస్ ఇక్కడితో వదిలిపెట్టదని, కాంగ్రెస్ పార్టీ హిల్ట్ పాలసీ కుంభకోణంపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలోని కాలనీల ప్రజలకు ఈ అంశాన్ని వివరిస్తామని తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని చెప్పారు. అనుముల రేవంత్ రెడ్డి కాదని, అవినీతి అనకొండ అని విమర్శించారు. 9300 ఎకరాల ప్రభుత్వ భూమిపై కన్నేసి లక్షల కోట్ల రూపాయలు దోచుకొని ఢిల్లీకి మూటలు పంపడానికి చేస్తున్న ఈ స్కామ్ ను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. హిల్ట్ పాలసీని వెనక్కి తీసుకొని లక్షల కోట్ల విలువచేసే ప్రజల భూమిని కాపాడే దాకా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని చెప్పారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఇంతటి భారీ కుంభకోణాన్ని, దోపిడీని చూసి తట్టుకోలేక తెలంగాణ పట్ల ప్రేమ ఉన్న తెలంగాణ బిడ్డ మాకు సమాచారం ఇచ్చారని వెల్లడించారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, సమాచారం లీక్ అయిందంటూ ప్రభుత్వం బాధపడుతున్నదని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే తమ ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జీడిమెట్ల ప్రాంతంలో గజానికి మార్కెట్ ధర లక్ష రూపాయలుగా ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కే భూమిని పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడతామని చెబుతున్నదని విమర్శించారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుంభకోణానికి ఇది నిదర్శనమన్నారు. భూముల దోపిడీ ఆర్నెళ్లుగా జరుగుతున్నదని, పాలసీ ఇప్పుడు బయటకు వచ్చిందని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న భూదోపిడీని కార్మిక సంఘాలు అడ్డుకోవలన్నారు.






# ఆదిలాబాద్‌కు వరాల జల్లు

### ఎయిర్‌పోర్టు నిర్మించి..పరిశ్రమలు రప్పిస్తాం

### యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ

### సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు

### రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన

### ఆదిలాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి

**ఆదిలాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు. వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం–అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో.. గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్–2047 డాక్యుమెంటరీ రూపొందించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. మూడేళ్లకే కాళేశ్వరం కూలింది. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ ఆ కుటుంబంలో గొడవలు పడుతున్నారు. అంబేద్కర్ ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తాం. ఎన్నికల ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తి చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు.తమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు కట్టితీరుతామని స్పష్టం చేశారు.ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తానే వస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిని పర్యాటక కేంద్రంగా మారుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు మళ్లీ వస్తానని.... రోజంతా సమస్యలపై సమీక్షిస్తానని తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్‌లో ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతోందని వివరించారు. ఆదిలాబాద్‌లో తప్పకుండా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. వర్సిటీ ఎక్కడ కట్టాలో స్థానిక నేతలంతా కలిసి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిలో యూనివర్సిటీ కడితే బాగుంటుందని తన భావన అని తెలిపారు. అనుమతి మాత్రమే తనదని.. ఎక్కడ కట్టాలో నిర్ణయం మీదేనని చెప్పుకొచ్చారు. ఏడాదిలో 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. రాబోయే రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. మన యువత ఐఏఎస్, ఐపీఎస్‌లు అయినప్పుడే తనకు సంతోషమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బాగా చదువుకుని తెలంగాణ ఖ్యాతిని దశదిశలా చాటాలన్నారు. సర్పంచ్‌లను చూసి ఎన్నుకోవాలని, పనిచేసే వారికే అవకాశం ఇవ్వాలన్నారు. రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, తదితరులు సభలో పాల్గొన్నారు.



## బాలు విగ్రహాన్ని అడ్డుకోవడం దారుణం

### రోశయ్య, బాలసుబ్రమణ్యం ఒకప్రాంతం వారు కాదు

### బిఆర్ఎస్ సెంటిమెంట్ రాజకీయాలు ఆపాలి

### రోశయ్య వర్ధంతి సభలో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ సెంటిమెంట్‌తో భారత రాష్ట్ర సమితి రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదనిమహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నగరంలోని రవీంద్ర భారతిలో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభలో మహేష్ గౌడ్ పాల్గొని ప్రసంగించారు. బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్ర భారతిలో పెడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. సెంటిమెంట్ రగల్చి బీఆర్ఎస్ లబ్ది పొందే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దేవుళ్ల విషయంలో సీఎం ఒక సామెతగా చెప్పారని.. దాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆరోపించారు. హిల్ట్ పాలసీ ద్వారా హైదరాబాద్‌లో సామాన్యులకు భూముల ధరలు అందుబాటులో వస్తాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ మారుతుందని తెలిపారు. అవినీతికి అలవాటు పడ్డ కేసీఆర్ కుటుంబం.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా అవినీతి అని ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ విమర్శించారు. కాగా.. ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 4వ వర్ధంతి సభను రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ దయానంద్, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్, జగ్గారెడ్డి, వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి నేతలు నివాళులర్పించారు. రోశయ్య వర్ధంతి సందర్భంగా వి.హనుమంతరావును రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ సత్కరించింది. అలాగే రోశయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన పేద విద్యార్థులకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ స్కాలర్ షిప్‌లు అందజేశారు.

## కోతుల సమస్యతో రైతుల పరేషన్

### జాతీయ సమస్యగా గుర్తించి చర్యలు తీసుకోవాలి

### లోక్‌సభలో ప్రస్తావించిన బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

కోతుల బెడదతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీజేపీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పెద్దమొత్తంలో వానరాలు పంటలను పాడు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఈ సమస్యను నివారించేందుకు జాతీయ స్థాయిలో కార్యక్రమం చేపట్టాలని సూచించారు. కోతుల సమస్యపై గురువారం లోక్‌సభ జీరో అవర్‌లో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. ఈ సమస్య తమ శాఖ కిందకు రాదని కొన్ని ప్రభుత్వ శాఖలు తప్పించుకుంటున్నాయని.. వానరాల సమస్య ఏ శాఖ కిందకు వస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. కోతుల సమస్య చిన్న విషయంలాగా అనిపిస్తోందని.. కానీ అందరూ ఈ సమస్య గురించి తెలుసుకుని నవ్వుతారని పేర్కొన్నారు. తెలంగాణతో పాటు దేశంలోని చాలా రాష్ట్రాల్లో కోతుల సమస్య ఉందని గుర్తుచేశారు. విషయంలో నోడల్ ఏజెన్సీ అవసరమని చెప్పారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కోతుల సమస్యను ప్రజలు ప్రస్తావిస్తున్నారని గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా ఈ సమస్య ఒక ఎజెండాగా మారిందని పేర్కొన్నారు. వానరాల సమస్యను పరిష్కరిస్తే సర్పంచ్‌గా గెలిపిస్తామని ప్రజలు అంటున్నారని.. దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఈ సమస్య తీవ్రంగా ఉందని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.

## సుప్రీంలో రాహుల్ గాంధీకి ఊరట

### భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసు

### ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

భారత ఆర్మీపై అనుచిత వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఉపశమనం లభించింది. రాహుల్‌గాంధీపై ట్రయల్ కోర్టు చర్యలను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులను 2026, ఏప్రిల్ 22 వరకు పొడిగించింది. రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ సతీష్ చంద్రలతో కూడిన ధర్మాసనం విచారణకు స్వీకరించింది. ఈ అంశాన్ని వివరంగా విచారిస్తామని తెలిపింది. 2022లో చేపట్టిన భారత్ జోడోయాత్రలో రాహుల్‌గాంధీ భారత సైన్యంపై అవమానకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై ఫిర్యాదుదారు ఉదరు శంకర్ శ్రీవాస్తవ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ట్రయల్ కోర్టు సమన్లు జారీ చేయడాన్ని సవాలు చేస్తూ రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు మే 29న కొట్టివేసింది. దీంతో ఈ ఉత్తర్వులపై రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఆగస్టు 4న రాహుల్ గాంధీ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. తదుపరి విచారణ తేదీ వరకు స్టే విధించింది.

## అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

### మరింతగా రూపాయి పతనం

### రూ.90.36 వద్ద ప్రారంభమై, 90.43కు చేరిక

**ముంబై, అక్షరకలం ప్రతినిధి**

భారతదేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో రూపాయి మరింతగా పతనం అయ్యింది. తాజాగా గురువారం ఉదయం డాలర్‌తో పోలిస్తే 28 పైసలు తగ్గి, ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 90.43కి చేరింది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో రూ.90.36 వద్ద ప్రారంభమై, కనిష్ట స్థాయి 90.43ని తాకింది. రూపాయి పడిపోవడం దిగుమతులను మరింత ఖరీదైనదిగా మారనున్నది. ఇది దేశంలో ధరల పెరుగుదలకు దారితీస్తుందని ఆర్థికవేత్తలు అభిప్రాయపడ్డారు. రూపాయి విలువ మరింతగా పతనం చెంది 91కి చేరుకుంటుందని వారు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ప్యానెల్ వడ్డీ రేటుపై నిర్ణయాన్ని శుక్రవారం ప్రకటించనున్నారు. అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి పతనం కొనసాగుతూనే ఉంది.

# చురుకుగా జైషే ఉగ్రవాద కూటమి

## జోరుగా మహిళల రిక్రూట్‌మెంట్

## 500లకే గంటపాటు శిక్షణ

**ఇస్లామాబాద్,**

పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే తన కార్యకలాపాలను విస్తరించేందుకు మహిళలతో ఏర్పాటు చేసిన ఉగ్రవాద గ్రూప్ చురుకుగా పనిచేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే దీనికి మహిళల నుంచి మంచి స్పందన వస్తోందని ఆ సంస్థ ప్రకటించుకుంది. మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ మహిళా గ్రూపుకు నేతృత్వం వహిస్తున్నారు. 'జమాతుల్-ముమినాత్'పేరుతో ఓ ప్రత్యేక యూనిట్‌ను తయారు చేస్తున్నది. అయితే, కొద్ది వారాల వ్యవధిలోనే వేల సంఖ్యలో మహిళల్ని ఆకర్షించి నట్లు తేలింది. ఈ విషయాన్ని స్వయంగా మసూద్ అజారే సోషల్ మీడియా వేదికగా వెల్లడించడం గమనార్హం. ఉగ్రవాద సంస్థ మహిళా విభాగంలో నియామకాల సంఖ్య పెరుగుతోందని జైష్ చీఫ్ మసూద్ అజార్ అందులో పేర్కొన్నారు. ఇప్పుడు జిల్లా యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 'జైషే మహిళా విభాగంలో నియామకాల సంఖ్య పెరుగుతోంది. చాలా తక్కువ సమయంలోనే 5,000 మందికిపైగా మహిళలు చేరారు. ఇదంతా అల్లా దయ వల్లే జరిగింది. చాలా మంది సోదరీమణులు నియామకం పొందిన వెంటనే తమ మానస్థిక స్థితిమారిపోయినట్లు చెబుతున్నారు. జీవిత లక్ష్యాన్ని గ్రహించినట్లు చెప్పారు. ఇప్పుడు జిల్లా యూనిట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి జిల్లాకు ఒక ముంటాజియా (మేనేజర్) ఉంటారు' అని ఆ పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. కాగా, పలు నివేదికల ప్రకారం.. జమాతుల్-ముమినాత్ కోసం నియామక డ్రైవ్ ఈ ఏడాది అక్టోబర్ 8న జైషే ప్రధాన కార్యాలయం మర్కజ్ ఉస్మాన్-ఓ-అలీలో ప్రారంభమైంది. ఈ డ్రైవ్‌లో భాగంగా పాక్‌లోని బహవల్‌పూర్, ముల్తాన్, సియాల్‌కోట్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లి నుంచి మహిళలను ఉగ్రవాద సంస్థలోకి చేర్చుకున్నారు. ఈ సంస్థ రూ.500 ఫీజుతో 40 నిమిషాలు ఆన్‌లైన్ శిక్షణ ఇస్తూ.. మహిళల్ని ఉగ్రవాదం వైపు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని భద్రతా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఐఎస్ఐఎస్, హమాస్, ఎల్‌టీటీఈ తరహాలో ఫిదాయిన్ (ఆత్మాహుతి) దాడులు నిర్వహించడానికి ఈ మహిళలతో ఉగ్రవాద బ్రిగేడ్‌లను ఏర్పాటు చేయడమే ఈ వ్యూహం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది.

# బంగారం, వెండి ధరల్లో దూకుడు

## గరిష్టస్థాయికి చేరుకున్న ధరల పెరుగుదల

## బంగారంతో పోటీ పడుతున్న వెండి ధరలు

**న్యూఢిల్లీ**

దేశంలో పసిడి ధరలు మళ్లీ పెరిగాయి. మంగళవారం కాస్తంత తగ్గిన ధరలు మళ్లీ విజృంభించాయి. వెండి ధర కూడా రికార్డు స్థాయికి చేరింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తున్న వైనం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు కోతపై అంతకంతకూ పెరుగుతున్న ఆశలు గోల్డ్‌కు డిమాండ్ మరింతగా పెరిగేలా చేస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, భారత్‌లో గురువారం ఉదయం 6.30 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర





రూ. 1,30,590గా ఉంది. నిన్నటి రేట్‌తో పోలిస్తే ఇది రూ.720 అధికం. 22 క్యారెట్ 10 గ్రాముల గోల్డ్ రేట్ కూడా రూ. 650 మేర పెరిగి రూ.1,19,710కు చేరుకుంది. ఇక పారిశ్రామిక డిమాండ్ అధికంగా ఉండటంతో వెండి ధరలూ రికార్డు స్థాయిని తాకాయి. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,91,100 వద్ద జీవితకాల గరిష్ఠానికి చేరింది. ఏడాదిలో ఇప్పటివరకూ బంగారం ధరలు 40 శాతం మేర పెరిగాయని పరిశీలకులు చెబుతున్నారు. వచ్చే ఏడాది కూడా గోల్డ్ రేట్స్‌లో జోరు కొనసాగుతుందని గోల్డ్‌మన్ శాక్స్ రీసెర్చ్ తాజా నివేదికలో తేలింది. కేంద్ర బ్యాంకులు భారీగా పసిడి కొనుగోళ్లకు దిగడం, నెమ్మదిస్తున్న అమెరికా ఆర్థిక వృద్ధి, బలహీనపడుతున్న డాలర్ వంటివి పుత్తడికి డిమాండ్ పెంచుతున్నాయి. ఇక అమెరికా ఫెడరల్ రిజర్వ్ చీఫ్‌గా కొత్త వ్యక్తిని ఎంపిక చేస్తామని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో వడ్డీ రేట్ కోతపై ఆశలు మరింత పెరిగాయి. ఫలితంగా బంగారం ధరలు మరింత ఎగబాకాయి. ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధన రంగాల నుంచి డిమాండ్ విపరీతంగా ఉండటం, సరఫరాలో తగ్గుదల వెరసి వెండి ధర ఆల్ టైమ్ గరిష్ఠాన్ని తాకేలా చేశాయి. గతేడాదితో ధరలతో పోలిస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ధర ఇప్పటివరకూ సుమారు 101 శాతం మేర పెరిగింది.

# పవన్ వ్యాఖ్యలను వక్రీకరించడం తగదు

## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం

ధర్మవరం, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ మాటలను వక్రీకరించి ప్రజల మనోభావాలతో ఆడుకోవడం మంచిదికాదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు రెండు తెలుగురాష్ట్రాలు సమానమే అన్నారు. ఆయన ఎప్పుడూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధిని కోరుకుంటారన్నారు. కోనసీమ ఎప్పుడూ పచ్చదనంతో ఉండేది, ఈ పచ్చదనం గురించి ఆంధ్ర, తెలంగాణ ప్రజలు చర్చించకునే వారు అన్నారే కానీ ఎక్కడా తెలంగాణ ప్రజల వల్ల అన్యాయం జరిగిందని అనలేదన్నారు. దీనిని వక్రీకరించడం భావ్యం కాదన్నారు. అదేవిధంగా పేర్నినాని లాంటి వాళ్లు తిన్నింటి వాసాలు లెక్కపెడతారని గ్రహించిన ఆంధ్ర ప్రజలు ఆయనకు, ఆయన పార్టీకి గత ఎన్నికల్లో బుద్ధి చెప్పినా జ్ఞానోదయం కాలేదని మండిపడ్డారు. త్వరలో వైసీపీకి గోరీ కట్టే రోజు దగ్గరలోనే ఉందని ఆయన అన్నారు

# కాకినాడలో గంజాయి దందా

## ఇటీవలి కేసులతో ప్రజల్లో ఆందోళన

**కాకినాడ,**



కాకినాడలో గంజాయి కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. 2023 ఆగస్టు 16న గంజాయి మత్తులో ఉన్న ఇద్దరు యువకులు కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో హల్‌చల్ చేశారు. ఓపి లేకుండా వైద్యం ఎందుకు చేయరంటూ సిబ్బందిపై దాడి చేశారు. అవుట్ పోస్ట్ పోలీసులు వారిని అదుపు చేసే ప్రయత్నం చేసినా ఆగలేదు. చివరికి సోదా చేయగా వారి వద్ద కత్తులు, గంజాయి బయటపడడం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఈ ఏడాది జూన్‌లో పెద్దాపురంలో జరిగిన మరిడమ్మ జాతరలో గంజాయి బ్యాచ్ హల్‌చల్ చేసింది. జాతర సందర్భంగా డ్యాన్స్ ప్రోగ్రాంను నిర్వహించగా అక్కడికి వచ్చిన కొందరు గంజాయి, మద్యం మత్తులో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఇరుగ్రూపులూ రక్తం కారేలా కొట్టుకున్నాయి. పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ వరకు జిల్లాలో వివిధ స్టేషన్ల పరిధిలో 41 గంజాయి కేసులు నమోదయ్యాయని జిల్లా పోలీసులు తెలిపారు. గంజాయి సరఫరా చేసే వారిని, కొనుగోలు చేసేవారిని, మధ్యవర్తులను గుర్తించి 140 మందిని అరెస్టు చేశామని చెప్పారు వీరి నుంచి 34 వాహనాలను సీజ్ చేశామని, సుమారు రూ.1.25 కోట్ల విలువైన 2,163 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. 2022 నుంచి జిల్లాలో 21 పోలీస్ స్టేషన్ల పరిధిలో పట్టుబడ్డ సుమారు రూ.4 కోట్ల విలువైన గంజాయిని ఇటీవల ఎస్పి జి.బిందు మాధవ్ ఆధ్వర్యంలో పోలీసులు ధ్వంసం చేశారు. 8,274.45 కిలోల డ్రై గంజాయి, 555 గ్రాముల లిక్విడ్ గంజాయి, 15 ఎండిఎంఎ మాత్రలను జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ నిర్వీర్యం చేసింది. ఈ ఏడాది నమోదైన కేసుల్లో కొన్ని .. ఈ ఏడాది జూన్‌లో కాకినాడ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి తరలిస్తున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ÷ులైలో కాకినాడ మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు కేజీల గంజాయిని విక్రయించేందుకు వీలుగా చిన్నచిన్న పొట్లాలు చుదుతుండగా పోలీసులు దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేసికోర్టుకు తరలించారు. సెప్టెంబర్ ఆరున తుని పట్టణం సీతారామపురం జంక్షన్ వద్ద అప్పుడే బస్సు దిగి అనుమానాస్పదంగా సంచరిస్తున్న కాకినాడకు చెందిన మిసాల షణ్ముఖ, జగడం చైతన్య సిద్దార్థ, జగన్నాథం, పెద్దిరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని సోదా చేయగా గంజాయి బయటపడింది.

# సాధారణ స్థితికి చేరుకుంటున్నాం

## విమానాల అంతరాయాన్ని సరిదిద్దుతున్నాం

## ఇండిగో విమానయాన సంస్థ తాజా ప్రకటన

**న్యూఢిల్లీ,**






దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో ప్రయాణ సేవల్లో తీవ్ర అంతరాయం కొనసాగుతున్నది. సిబ్బంది కొరతతో సతమతం అవుతున్న ఇండిగో.. నవంబర్‌లో ఏకంగా 1,232 సర్వీసులను రద్దు చేసినట్లు డీజీసీఏ ప్రకటించింది. అంతేకాదు, కేవలం గడిచిన రెండు రోజుల వ్యవధిలోనే వందలాది విమానాలను సంస్థ రద్దు చేసింది. ఢిల్లీ, ముంబై,హైదరాబాద్ సహా ఇతర పట్టణాలకు విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో సంక్షోభం తలెత్తింది. మరోవైపు విమానాల రద్దు, ఆలస్యంపై ఇండిగో సంస్థ స్పందించింది. సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపింది. క్రమంగా తమ విమానాలు పునరుద్ధరించ నున్నామని వెల్లడించింది. విమానాల రద్దు కారణంగా ప్రభావితమైన ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. 48 గంటల్లో తమ కార్యకలాపాలు సాధారణ స్థితికి వస్తాయని తెలిపింది. ఈ మేరకు గురువారం ఉదయం ప్రకటన విడుదల చేసింది. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలు, ఎయిర్‌పోర్టులలో రద్దీ వంటి కారణాలు విమానాల రద్దుకు దారితీస్తున్నాయి. గత రెండు రోజుల్లోనే ఏకంగా 250 నుంచి 300 విమానాలను సంస్థ రద్దు చేసింది. ఈ కారణంగా ప్రధాన విమానాశ్రయాల్లో సంక్షోభం ఏర్పడింది. విమానాల రద్దుతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేలాది మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుపోయి దిక్కుతోచని స్థితిలో ఆందోళన చెందుతున్నారు. ఎయిర్‌పోర్ట్స్ వద్ద భారీ క్యూలు దర్శనమిస్తున్నాయి. విమానాలు రద్దు కావడంతో ప్రముఖ ఎయిర్‌లైన్ సంస్థ ఇండిగో ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరింది. అదే సమయంలో తాజా పరిస్థితిపై ప్రయాణికులు నిరాశను వ్యక్తం చేస్తున్నారు. సంస్థ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విమాన సర్వీసులు రద్దు కావడంతో విమానాశ్రయాలలో ప్రయాణికులు ఆగ్రహంతో సిబ్బందిని నిలదీస్తున్న దఅశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి. ప్రధాని నరేంద్ర మోడీ, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును ట్యాగ్ చేస్తూ పలువురు నెటిజన్లు ఎక్స్ వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 7 గంటలకు పైగా చిక్కుకుపోయిన ఓ ప్రయాణికుడు ఢిల్లీ ఎయిర్‌పోర్టులో తీవ్ర గందరగోళం తలెత్తినట్లు ఎక్స్‌లో పేర్కొన్నాడు. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు 12 గంటలకు పైగా ఎటువంటి కన్ఫర్మేషన్ లేకుండా పడిగాపులు పడుతున్నారని, ఇండిగో సిబ్బంది అబద్దాలు చెబుతూ జలగల్లా పీడిస్తున్నారని విమర్శించారు. సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలు, ఎయిర్‌పోర్టులలో రద్దీ వంటి కారణాలు విమానాల రద్దుకు దారితీస్తున్నాయి. సంస్థ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విమాన సర్వీసులు రద్దు కావడంతో విమానాశ్రయాలలో ప్రయాణికులు ఆగ్రహంతో సిబ్బందిని నిలదీస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమిచ్చాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్ పనితీరును డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) బుధవారం ప్రశ్నించింది. నవంబర్‌లో 1,232 విమానాలు రద్దవడంతోపాటు విమానాల రాకపోకల సమయాల్లో జాప్యం జరిగింది. ఈ పరిస్థితిపై దర్యాప్తు చేస్తున్నట్లు డీజీసీఏ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రయాణికులకు జరుగుతున్న అసౌకర్యాన్ని కనిష్ఠ స్థాయికి తగ్గించేందుకు చేపట్టవలసిన చర్యల గురించి ఇండిగోతో కలిసి మదింపు చేస్తున్నట్లు తెలిపింది.

# రైతు సమస్యలపైనే ప్రధాన దృష్టి

## రైతన్నకు అండగా ఉండడమే మా విధానం

## నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు

## గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపి చూపాం

## విద్యుత్ ఛార్జీలు పెంచే ఆలోచన లేదు

## వైసిపి హయాంలో వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించారు

## నల్లజర్లలో రైతన్నా మీకోసంలో సిఎం చంద్రబాబు

**కాకినాడ,**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కనుక రైతుల సమస్యలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. రైతన్నకు అండగా ఉంటామనేది మా మొదటి నినాదం అన్నారు.. నీటి వనరులు పెంచేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్లలో సీఎం చంద్రబాబు బుధరం పర్యటించారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా రైతులు, రైతు కుటుంబాలతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి.. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు. అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చాం.. అమలు చేస్తున్నాం. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అయ్యింది. గోదావరి జలాలను కృష్ణా నదికి కలిపాం. రాబోయే రోజుల్లో గోదావరిని వంశధారకు కలుపుతాం. పెన్నా వరకూ తీసుకెళ్తాం. విద్యుత్ ఛార్జీలను పెంచేది లేదని మరోసారి స్పష్టం చేస్తున్నా. ఛార్జీలను పెంచకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తాం అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్



జగన్ మోహన్ రెడ్డిపై ఈ సదర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈరంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.. జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంతరి అచ్చన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఎన్నికల సంస్కరణలపై చర్చించే దమ్ముందా ?

పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. దీనిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలి. అప్పడే ఎన్నికల సంస్కరలప చర్చకు అర్థం ఉంటుంది. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడుతున్న వారు అప్పడు రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘంపై విమర్శలు చేయకుండా చూడాలి. అలా చేస్తే శిక్షార్హ్హులు అయ్యేలా చేయగలగాలి. సర్‌పై చర్చకు అనుమతించినందున పార్లమెంటులో ఈ అంశాలన్నీ చర్చించాలి. అనేకానేక అంశాలు చర్చ చేయాలి. దేశానికి గుదిబండగా మారిన గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థ, ఒకే వ్యక్తి వరుసగా చట్టసభలకు ఎన్నికవ్వడం, డబుల్ పెన్షన్లు పొందడం వంటివన్నీ ఈ ఎన్నికల సంస్కరణలపై జరిగే చర్చలో భాగం కావాలి. అప్పడే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా బయట పడుతుంది. అలాగే విపక్షాల నిజాయితీ కూడా ప్రజలకు తెలుస్తుంది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చించకుండా ఈ అంశాలను చర్చించాలి.

విపక్షాల సూచనలనలు పరిగణించాలి. అంతా కలసి సమగ్ర ఎన్నికల విధానం రూపొందించాలి. అలాగే ఇటీవల పదవీ విరమణ చేస్తూ..సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను కూడా చర్చించాలి.ఎస్సీల్లో క్రిమిలేయర్ వర్తింప చేయాలన్న సూచనలు సభముందు చర్చించాలి. ఇకపోతే... ఇంతగా టెక్నాలజీ పెరిగినా..దానిని కేంద్ర ఎన్నికల సంఘం వినియోగించుకోవడం లేదేమో అని అనిపిస్తోంది. ఓటర్ల జాబితా మొదలు, ఓటరు నమోదు ప్రక్రియన సులువుగా చేయడం, లేని ఓట్లను తొలగించడం అన్నది సులువుగా జరగాలి. కానీ అలా జరగడం లేదనడానికి సర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు రుజువు చేస్తున్నాయి. ఇటీవల ఉడాయ్ 2కోట్ల ఆధార్



కార్డులన నంబర్లను తొలగించింది. ఎక్కడా గందరగోళ రాలేదు. కాన ఓటు వషయంలో మాత్రం గందరగోళం ఏర్పడుతోంది. పక్కాగా ఓటు నమోదు, జాబితా రూపకల్పన, ఓటు అడ్రస్ మార్చుకోవడం అన్నది కంప్యూటర్ ముందు కూర్చుంటే అయిపోవాలి. నకిలీ ఓటు నమోదయితే కఠిన శిక్షలు అమలు కావాలి. మనదేశంలో తప్పులకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ఈ తరహాలో ఆలోచన చేయాలి. ఓటును ఆధార్‌తో అనుసంధానం చేయడమే గాకుండా పక్కా ఓటరు కార్డు, జాబితాను రూపొందించాలి. సర్ లాంటి ప్రక్రియను ప్రతి ఎన్నికలకు ముందు జరపాలి. దొంగ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను నిరంతరం తొలగించేలా వ్యవస్థను రూపొందించాలి. ఇకపోతే భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్, దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇలాంటి వివాదాలు రాకుండా పక్కాగా లక్ష్యాలను నిర్దేశించేలా పార్లమెంట్ చట్టాలను ఆమోదించాలి. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తోపాటు గుజరాత్‌లో సర్‌పై వివాదాలు రాకుండా చేయగలగాలి. ఇకపోతే బిఎల్ఓల మృతి వార్తలను దీనికి ఆపాదిస్తూ అసలు వ్యవస్థ పనిచేయకుండా చేయాలన్న మమతా బెనర్జీ లాంటి వారికి గట్టిగా సమాధానం చెప్పాలి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ పక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారించింది. ఇసి నుంచి వివరాలు తీసుకుంది. అయినా వివాదాలు సృష్టించేందకు విపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదు. ఇది రాజ్యాంగ విధులను అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయ బడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002-2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నది. నిజమైన ఓటర్లు నింపాదిగా ఉండవచ్చు. వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం లేకుండా చూడాలి. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్తాయిలో బిఎల్‌వోలు పనిచేయాలి. పక్కాగా సమాచారం సేకరించాలి. ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. సవరించిన జాబితాల్లో తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించడం ద్వారా ఎక్కడా ఎలాంటి అపోహలకు తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్ తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోవాలి. ప్రధానంగా టెక్నాలిజితీ నకిలీ ఓట్లకు చెక్ పెట్టవచ్చు. ఎఐ వినియోగం పెంచుకోవాలి. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే మరో ధర్మం ఉండరాదు. ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి రాకుండా చూడాలి. ఖచ్చితమైన నమోదు బాధ్యతను కేంద్ర ఎన్నికల సంఘం పాటించాలి. అంతేగాక గందరగోళానికి దారితీసేలా చర్యలు ఉండరాదు. ఈ క్రమంలో కేంద్రం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ఓటరు నమోదు అన్నది వ్యవస్థీకృతం కావాలి. పక్కాగా ఓటు నమోదు సాగాలి. ఎన్నికల సంస్కరణలపై చర్చలో ఇలాంటి అంశాలను అన్నింటినీ చర్చించాలి. విపక్షాల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. దేశం అభివృద్ధి చెందాలంటే పక్కా ఓటు నమోదు వ్యవహారం ఉండాలి. లోటుపాట్లను చర్చించి సమగ్ర విధానంతో ముందుకు సాగేలా సవరణలకు వెనకాడరాదు.

## దిత్వా ప్రభావంతో నెల్లూరులో భారీ వర్షం

### లోతట్టు ప్రాంతాలు జలమయం

నెల్లూరు

:దిత్వా తుపాను ప్రభావంతో ఏపీలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరులో మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజల అవస్థలు పడుతున్నారు. మాగుంట లేఔట్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు భారీగా నిలిచింది. దీంతో రాకపోకలు నిలిపివేశారు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో నాలుగు రోజులుగా వర్షాలు పడుతున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు కుంటలు జలకళను సంతరించుకున్నాయి. గుంజన నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వర్షం కారణంగా తిరుపతి-కడప ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పలు చోట్ల రహదారులపై వరద నీరు చేరింది.

## అమరావతి పేరుతో రియల్ వ్యాపారం

### తొలివిడత భూములతో రాజధాని ఎక్కడ
### అప్పుడే రెండో విడతలో భూసేకరణ ఎవరి కోసం
### చంద్రబాబు తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల

విజయవాడ,

:మింగ మెతుకు లేదు..మీసాలకు సంపెంగ నూనెలా ఉంది ముఖ్యమంత్రి చంద్రబాబు గారి తీరు అని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. తొలి విడత సేకరించిన 54 వేల ఎకరాల్లో వరల్డ్ క్లాస్ నగరం అమరావతి ఎక్కడ అన్నారు. ఐకానిక్ సముదాయాల నిర్మాణాలేవి? రైతుల నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల్లో 29 వేల మంది రైతులకు ఇచ్చిన హామీల సంగతేంటని ప్రశ్నించారు. 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒక్క కిలోమీటర్ అయినా నిర్మాణం జరిగిందా అన్నారు. కళ్ళముందు సింగపూర్, జపాన్, డిల్లీ నగరాలు కనిపిస్తున్నట్లు, అమరావతి విశ్వనగరంలో ఇక భూములు లేనట్లు అప్పుడే రెండో విడత 16 వేల ఎకరాల భూ సేకరణ మొదలు పెడతారా ? ఇది రియల్ ఎస్టేట్ మాఫియా కాకుంటే మరేంటని నిలదీసారు. అదానీ,అంబానీ కి బాకీ పడ్డారని భూములు సేకరిస్తున్నారా అని నిలదీసారు. ముంబాయి ఛత్రపతి విమానాశ్రయం 1850 ఎకరాలు.. భోగాపురం 2200 ఎకరాలు. మరి అమరావతికి 5 వేల ఎకరాలు ఎందుకని అన్నారు. బీజింగ్,లండన్ లలో ఒలంపిక్స్ నిర్వహించే స్పోర్ట్స్ సిటీలు 150 ఎకరాల విస్తీర్ణమే. మరి అమరావతి స్పోర్ట్స్ సిటీకి 2500 ఎకరాలు ఎందుకు ? గడిచిన 11 ఏళ్లలో ఒక్క పరిశ్రమ రాని అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీల కోసం భూములు అంటే నమ్మశక్యమేనా ?

రాజధాని భూములపై వెంటనే శ్వేతపత్రం ఇవ్వాలి. మలివిడత భూ సేకరణపై అనుమానాలను నివృత్తి చేయాలి. అఖిలపక్షాన్ని వెంటనే పిలవాలి. అమరావతి విశ్వనగరం అవ్వాలనేది మా ఆకాంక్ష. తొలివిడతలో సేకరించిన భూముల్లో రాజధాని కట్టకుండా మలి విడత భూములు ఇవ్వాలని, లేకుంటే మున్సిపాలిటీ అవుతుందని రైతులను బ్లాక్ మెయిల్ చేయడం దారుణం. ఇది భూములు ఇచ్చిన 29 వేల మంది రైతులను మోసం చేయడమే. రెండో విడత భూ సేకరణను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. రాజధానికి లక్ష కోట్ల అప్పులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అమరావతి నిర్మాణం కేంద్రం భాధ్యత. రాజధాని విభజన హామీ. స్వయంగా కేంద్ర ఆర్ధిక మంత్రి గారు రాష్ట్రానికి వస్తే, రాజధానికి సహాయం అడగాల్సిన పేరు శాలువాలు కప్పి, ఆహా ఓహో అని డప్పు కొడతారా ? అమరావతి పేరుతో చేసే
అప్పులు జీవితాలలో తీరేవేనా అని సూటిగా ప్రశ్నించారు.

## ఆర్టీసీలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం

### అన్ని కమిటీల్లో దివ్యాంగులకు ఒకరికి అవకాశం
### దివ్యాంగుల పెన్షన్ 6వేలకు పెంచిన ఘనత మాదే
### రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు

విజయవాడ,

ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఇకపై దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం తరపున సీఎం.. 7 వరాలు ప్రకటించారు. స్థానిక సంస్థలు, కార్పొరేషన్లు, పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజెస్‌లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేస్తామని తెలిపారు. ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అందించినట్టుగానే దివ్యాంగులకు మళ్లీ ప్రారంభిస్తామని అన్నారు. శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్‌మెంట్ స్కీములు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామన్నారు. దేశంలో ఎక్కడా కూడా పింఛన్లకు రూ.6 వేలు ఇచ్చే ప్రభుత్వం లేదని.. ఒక్క ఏపీలో మాత్రమే ఉందని చంద్రబాబు నాయుడు అన్నారు. రూ.3 వేల పింఛన్‌ను రూ.6వేలకు పెంచామని గుర్తుచేశారు. 63లక్షల 50వేల మందికి ప్రతి నెలా ఒకటో తేదీనే ఇళ్లకు వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని వివరించారు. దివ్యాంగులపై తమ ప్రభుత్వానికి ఉన్న కమిట్‌మెంట్ ఇదని పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు కాబట్టే... అనేక రంగాల్లో రాణిస్తున్నారని చెప్పుకొచ్చారు.బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ కేటాయిస్తామని వెల్లడించారు. బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజీతో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, హాస్టల్స్‌లో చదివే దివ్యాంగ విద్యార్థులకు అదే చోట సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో అమరావతిలో 'దివ్యాంగ్ భవన్' ఏర్పాటు చేస్తామన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. 'ఏడాదికి రూ.6వేలకోట్లు పెన్షన్ రూపంలో అందిస్తున్నాం. బ్యాక్ లాగ్ పోస్టులకు స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ పొడిగిస్తున్నాం.ఎన్ని అడ్డంకులు ఉన్నా వైకల్యం అడ్డుకాదని ఇక్కడ ఉన్న కొంతమంది నిరూపించారు. అలాంటి ఆదర్శవంతులను అభినందించాలి. ఆశీర్వదించాలి. దృష్టి లోపం ఉన్నా కరుణా కుమారి పట్టుదలతో రాణించి అవార్డు సాధించారు. అంతర్జాతీయ ప్రపంచ కప్ క్రికెట్ 42 పరుగులు సాధించి భారత్‌కు కప్ అందించింది. ఆమె ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్‌లో చదివి ఈ స్థాయికి చేరిందంటే నేను గర్విస్తున్నా. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తి పొందాలి. అజయ్ కుమార్ రెడ్డి అర్జున అవార్డు సాధించడం గొప్ప విషయం. కర్ణాటక తరపున ఆడిన దీపిక మన రాష్ట్రంలో పుట్టారు. కంటి చూపు పోయినా అధైర్య పడకుండా క్రికెట్‌లో, వంద మీటర్ల పరుగులో రాణించారు.నేడు మెగాడీఎస్సీ ద్వారా 2వేలకు పైగా పోస్టులను భర్తీ చేస్తున్నాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా బస్సు ప్రయాణం సదుపాయం కల్పిస్తున్నాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'విశాఖపట్నంలో నేషనల్ సెంటర్ పర్ డిజేబుల్ స్పోర్ట్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం. కరుణ కుమారికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున రూ. 5లక్షలు, మరో రూ. 5 లక్షలు, అంధుల క్రికెట్ అసియేషన్ ఒక లక్షతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.15లక్షలు, ఇళ్లు కట్టిస్తున్నాం. అజయ్ కుమార్ రెడ్డికి ప్రభుత్వం తరపున రూ.2 లక్షలు, ఎసీఏ తరపున లక్ష ఇస్తున్నాం. దీపికకు రూ.10 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఇంద్రధనస్సు రంగుల్లా మీ జీవితాలు బాగుండాలని, ఏడు వరాలు ఇస్తున్నాం. దివ్యాంగులు అందరికీ ఉచిత ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో గెలుస్తారు.. ఓటమి చెందితే.. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ప్రాధాన్యత ఇస్తాం.ప్రజాసేవకు దివ్యాంగులు అన్ని విధాలా సమర్థులని చెప్పేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు ఇచ్చేలా దివ్యాంగులకు కూడా రూ.19 కోట్లు కేటాయించి రుణాలు ఇస్తాం. క్రీడల్లో రాణించేలా అన్ని విధాలా ప్రోత్సహిస్తాం. టిడ్కో ఇళ్లు ఎక్కడ ఇచ్చినా.. గ్రౌండ్ ఎ÷-లోర్‌లో ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. వినికిడి లోపం ఉన్న వారికి ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తాం. రెసిడెన్షియల్ విద్యార్థులు ఎక్కడ ఉంటే అక్కడకు వచ్చి పెన్షన్ ఇచ్చే ఏర్పాటు చేస్తాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అమరావతితో సహా అన్ని జిల్లాల్లో విభిన్న ప్రతిభావంతుల కోసం ఒక భవనం ఏర్పాటు చేస్తాం. విభిన్న ప్రతిభావంతుల భవన్‌లో మీరు కార్యక్రమాలు చేసుకోవచ్చు. ప్రజా రాజధాని అమరావతిలో స్వేచ్ఛగా తిరిగేలా ఏర్పాట్లు చేస్తాం. మీకు అండగా, తోడుగా నేను ఉంటా.. మిమ్మలను ముందుకు నడిపిస్తా. ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లండి.. మిమ్మలను ఆదుకునే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎంత బిజీగా ఉన్నా మీతో మమేకం అయ్యి, మీకు ధైర్యం చెప్పాలనే ఉద్దేశంతోనే ఈకార్యక్రమానికి వచ్చాను. 2019 నుంచ 2024 మధ్య ఎప్పుడైనా ఇలాంటి కార్యక్రమాలు చూశారా.. దివ్యాంగులకు సభ పెట్టారా అని అడుగుతున్నా. ఒక్క రూపాయి అయినా మీకు సాయం చేశారా ఆలోచన చేయండి. దివ్యాంగులపై కక్ష కట్టి దాడులు చేశారు తప్ప.. మిమ్మలను ఆదుకోలేదు. నేను మీకు అండగా ఉంటాను.. తప్పకుండా మీకు ప్రభుత్వం అన్ని విధాలా చేయూతను ఇస్తుంది' అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.కార్యక్రమంలో సీఎంతో పాటు మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, పెద్దఎత్తున విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

## ఏపీకి నక్షా కింద రూ.125 కోట్లు మంజూరు

### కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి

అమరావతి,

కేంద్ర ప్రభుత్వం ఏపీకి నక్షా కింద రూ.125 కోట్లు మంజూరు చేసిందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. నక్షా కార్యక్రమం కింద పట్టణ భూసమీకరణ వ్యవస్థను ఆధునికీకరించడంలో చూపిన ప్రగతికి కేంద్రం ఈమేరకు నిధులు మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. 10 పట్టణ స్థానిక సంస్థల్లో చూపిన విశేష పురోగతికి గుర్తింపుగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ విషయాన్ని 'ఎక్స్' ద్వారా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. ప్రధాని మోదీ దూరదృష్టి, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో పాలనను మరింత బలపరిచే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పెమ్మసాని అన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు జారీచేసే నక్ష ప్రాజెక్టుకు రాష్ట్రంలో పది పుర, నగరపాలక సంస్థలను కేంద్రం ప్రయోగాత్మకంగా ఎంపిక చేసింది. 2026 మార్చి నెలాఖరులోగా ప్రాజెక్టు పూర్తిచేసి ప్రజలకు కార్డులు ఇస్తారు. రెండోదశలో మరికొన్ని పట్టణాలు ఎంపికయ్యే అవకాశాలున్నాయి. నగరాలు, పట్టణాల్లో భూములు, స్థలాలపై కచ్చితమైన రికార్డుల తయారీ, ఉన్న రికార్డుల నవీకరణ ద్వారా వివాదాలకు పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో జాతీయ జియో స్పేషియల్ పరిజ్ఞానం ఆధారంగా పట్టణ ఆవాసాల్లో భూ
సర్వే (నక్ష) పేరుతో కేంద్రం ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ ఏడాది ప్రారంభించింది. పైలట్ ప్రాజెక్టు అమలు కోసం దేశవ్యాప్తంగా 152 పట్టణ స్థానిక సంస్థలను ఎంపికచేసి రూ.194 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో ఒంగోలు, అనంతపురం, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కాకినాడ, ఏలూరు, తిరుపతి, మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థలతోపాటు కుప్పం పురపాలక సంఘాన్ని తొలి విడతలో కేంద్రం ఎంపిక చేసింది.

## ఎపిలో టెట్ హాల్ టిక్కెట్లు విడుదల

అమరావతి,

ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. డిసెంబర్ 10 నుంచి జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను అధికారులు వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ కోసం అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రతి రోజూ రెండు విడతల్లో ఈ పరీక్షలు జరగనుండగా.. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి సెషన్; మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు రెండో సెషన్ ఉంటుందని టెట్ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి తెలిపారు. అక్టోబర్ 24 నుంచి నవంబర్ 23వరకు దరఖాస్తులు స్వీకరించగా.. 2,41,509మంది అభ్యర్థులు 2,71,692 దరఖాస్తులు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మరోవైపు, మాక్ టెస్టులను సైతం అందుబాటులోకి తీసుకొచ్చారు.

## మహానరగంగా ఇక హైదరాబాద్

### జిహెచ్ఎంసిలో 27 మున్సిపాటలిటీల విలీనం
### మున్సిపల్ రికార్డులను స్వాధీనం
### సిబ్బంది వివరాలు తెలియచేయాలని సూచనలు
### జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రత్యేక ఆదేశాలు జారీ

హైదరాబాద

:గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 27 మున్సిపాలిటీల విలీనం పక్రియ వేగవంతం అయింది. ఇప్పటికే ప్రభుత్వం పంపిన ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ప్రత్యేక ఆదేశాలను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో రికార్డులను స్వాధీనం చేసుకోవాలని డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలు ఇచ్చారు. జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లు రికార్డ్స్ స్వాధీనం చేసుకోవడంతో పాటు ప్రత్యేకంగా రికార్డ్స్ ప్రొఫార్మ రూపొందించాలని తెలిపారు. ఇక, 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితాను జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేటర్ లో విలీనం అయ్యే 27 మున్సిపాలిటీలలో ఉన్న సిబ్బంది వివరాలను తక్షణమే అందించాలని పేర్కొన్నారు. రెగ్యులర్ ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా లేఖ రాశారు. జీహెచ్ఎంసీలో మున్సిపాలిటీల పక్రియ వేగవంతం చేసేందుకు అత్యవసరంగా ఈ డేటాను కోరినట్లు కమిషనర్ లేఖలో స్పష్టం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యాక్ట్-1955లో వచ్చిన తాజా ఆర్డినెన్స్‌ల ఆధారంగా విస్తరణకు అనుమతి ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి నుంచి మొత్తం తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ జీహెచ్ఎంసీ పరిధిలో భాగం కానుంది. ఈ మేరకు కోర్ అర్బన్ రీజియన్ విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది. జీహెచ్ఎంసీని ఇప్పుడు రాష్ట్రంలోనే అతిపెద్ద అర్బన్ అడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌గా మారుస్తూ తెలంగాణ ప్రభుత్వ సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. 27 మున్సిపాలిటీల్లో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతల జాబితా విడుదల చేస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఛత్తీస్‌గడ్‌లో మరో ఎన్‌కౌంటర్

### ఐదుగురు మావోలు..ఒక పోలీస్ మృతి

బీజాపూర్,

అడవుల్లో రక్తపుటేరులు పారుతున్నాయి. కేంద్రహోంశాఖ విధించిన గడువు సమీపిస్తున్న కొద్దీ అరణ్యాలు కాల్పుల మోతతో దద్దరిల్లుతున్నాయి. బుధవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్ జరిగినట్లు పోలీసులు తెలిపారు. పశ్చిమ బస్తర్ డివిజన్‌లోని అడవిలో భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయని అన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు, పోలీసుల డిస్టిక్ట్ రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి) మరణించినట్లు తెలిపారు. మరో జవాన్‌కి గాయాలయ్యాయని అన్నారు. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుండి మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రాష్ట్రపోలీసుల్లోని రెండు విభాగాలైన డిస్టిక్ట్ రిజర్వ్‌గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ మరియు సిఆర్‌పిఎఫ్ ఎలైట్ గ్రూప్ కోబ్రా ( కమాండో బెటాలియన్ ఫర్ రిసోల్యూట్ యాక్షన్ ) ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని ఆ అధికారి తెలిపారు. తాజా ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు 268మంది మావోయిస్టులు మరణించారు.

## సభా హక్కుల ఉల్లంఘన ఇస్తే గట్టిగా జవాబిస్తా

న్యూఢిల్లీ,

కాంగ్రెస్ ఫైర్‌బ్రాండ్ ఎంపీ రేణుకా చౌదరి తన కారులో ఒక కుక్కను తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి రావడం ఇటీవల సంచలనమైంది. ఎంపీలకు కల్పించిన హక్కులకు ఇది విరుద్ధమని బీజేపీ దీనిపై మండిపడగా, ఆమెపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రవేశపెట్టనున్నారనే ప్రచారం జరిగింది. దీనిపై పార్లమెంటు వెలుపల ఆమెను మీడియా బుధవారంనాడు ప్రశ్నించినప్పుడు ఆమె 'బౌ బౌ' అంటూ రియాక్షన్ ఇచ్చారు. 'ఇంతకంటే ఏమి చెప్పాలి? తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు చూద్దాం. సమస్య ఏముంది? అది వచ్చినప్పుడు గట్టి సమాధానమిస్తాను' అని చెప్పారు. పార్లమెంటు సమావేశాల రేణుకా చౌదరి కారులో ఒక శునకాన్ని తీసుకుని పార్లమెంటు ఆవరణలోకి వచ్చారు. వెంటనే భద్రతా సిబ్బంది ఆ కుక్కను వెనక్కి పంపేశారు. తాను రోడ్డుపై వస్తున్నప్పుడు రెండు వాహనాలు ఢీకొని మధ్యలో కుక్కపిల్ల కనిపించిందని, అది గాయపడి ఉంటుందని భావించి కారులో తీసుకువచ్చానని, ఇక్కడకు వచ్చిన వెంటనే ఆ కుక్కను తన ఇంటికి పంపించేశానని చెప్పారు. ఇందులో సమస్య ఏముందని ప్రశ్నించారు. రేణుకా చౌదరి చర్యను బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ తప్పుపట్టడంతో ఆమె తిరిగి స్పందించారు. కాలుష్యంతో జనం చనిపోతున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# వన్డేలే నా ఫ్యూచర్..

### టెస్టుల్లో కం బ్యాక్ ఇవ్వడం కుదరదు


### విరాట్ కోహ్లీ కీలక వ్యాఖ్యలు

దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో మొదలుపెట్టాడు. వన్డే కెరీర్ లో కోహ్లీకిది 52వ సెంచరీ. మ్యాచ్ తర్వాత, అతను టెస్ట్ క్రికెట్‌లోకి తిరిగి వస్తాడా? అని గత కొంతకాలం నుంచి అడుగుతున్న ప్రశ్నకు సమాధానం చెప్పాడు. ాంచీలో జరిగిన తొలి వన్డేలో 135 పరుగులు చేసి, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచిన తర్వాత, కోహ్లీ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌పై మాత్రమే దృష్టి పెడుతున్నానని స్పష్టం చేశాడు. "ఇది ఇలాగే ఉండబోతోంది, నేను ఒకే ఫార్మాట్ ఆడుతున్నాను" అని కోహ్లీ చేసిన ఈ ప్రకటన రన్ మేషిన్ ఫ్యూచర్ ప్లాన్ ఏంటన్నది తేలిపోయింది. రాంచీలో జరిగిన తొలి మ్యాచ్‌లో కోహ్లీ 120 బంతుల్లో 135 పరుగులు చేసి తన 52వ వన్డే సెంచరీని పూర్తి చేసుకున్నాడు. తద్వారా ఇప్పటికీ వైట్ బాల్ కింగ్ తానేనని మరోసారి నిరూపించాడు. అతని ఇన్నింగ్స్ భారత్‌ను పటిష్ట స్థితికి వెళ్లడంతో పాటు ఉత్కంఠపోరులో విజయాన్ని అందించింది. మ్యాచ్ అనంతరం జరిగిన కార్యక్రమంలో టెస్ట్ క్రికెట్‌లోకి మళ్లీ వస్తారా అని ప్రశ్నించగా, కోహ్లీ ఏమాత్రం సంకోచించకుండా, ఇప్పుడు తన శరీరం, మనసు అవసరాలను అర్థం చేసుకున్నానని, ప్రస్తుతం ఒకటి కంటే ఎక్కువ ఫార్మాట్‌లు ఆడటం సాధ్యం కాదని స్పష్టం చేశాడు. టెస్టుల్లో కం బ్యాక్ ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పేశాడు.కొద్ది రోజుల క్రితం, బీసిసిఐ కొంతమంది అనుభవజ్ఞులైన ఆటగాళ్లను తిరిగి టెస్ట్ జట్టులోకి తిరిగి తీసుకురావాలని యోచిస్తోందని వార్తలు వచ్చాయి. ఇందులో కోహ్లీ, రోహిత్ పేర్లు ఉన్నాయి. 37 ఏళ్ల వయసులో కోహ్లీ మునుపటిలా అన్ని ఫార్మాట్లలో కొనసాగలేనని భావిస్తున్నాడు. మ్యాచ్‌కు ఒక రోజు ముందు తాను పూర్తిగా విశ్రాంతి తీసుకున్నానని, తద్వారా



ఎనర్జీ నిలుపుకున్నానని చెప్పాడు. తన మనస్సు చురుకుగా ఉన్నంత వరకు, శరీరం ఫిట్‌గా ఉన్నంత వరకు, ఆట మరింత సులభం అనిపిస్తుందని" కోహ్లీ పేర్కొన్నాడు. పిచ్ ప్రారంభంలో బ్యాటింగ్‌కు ఈజీ అనిపించిందని, కానీ తర్వాత నెమ్మదించింది. అటువంటి పరిస్థితిలో, అవగాహన, షాట్ సెలక్షన్, అనుభవం చాలా ఉపయోగపడ్డాయి. ప్రాక్టీస్‌పై నమ్మకం ఉంచనని, తన మానసిక బలం, ఆటపై ఉన్న ఇష్టం, డెడికేషన్‌పై నమ్మకం ఉంచుతానని' కోహ్లీ స్పష్టం చేశాడు. తాను కేవలం వన్డేలు మాత్రమే ఆడాలని భావిస్తున్నట్లు కోహ్లీ స్వయంగా ప్రకటించాడు. అంటే 2027 వన్డే వరల్డ్ కప్ కోసం ఒక్క ఫార్మాట్లోనే కొనసాగుతున్నట్లు ఇండైరెక్టుగా కోహ్లీ చెప్పకనే చెప్పేశాడు. దాంతో వన్డే వరల్డ్ కప్ వరకు కోహ్లీ ఆడతాడా అనే ఊహాగానాలకు చెక్ పెట్టాడు.కోహ్లీ ఇదే ఫిట్ నెస్ మెయింటైన్ చేస్తే ఈజీగా మరో మూడేళ్లు క్రికెట్ ఆటగలడు. అందులోనూ కేవలం ఒకే ఫార్మాట్లో ఆడుతున్నందున అంతగా ఒత్తిడి, అలసట సైతం





అనిపించవు. మధ్యలో ఏడాదికి రెండు నెలలపాటు ఐపీఎల్ సీజన్ తో బిజీగా ఉంటాడు. కనుక వచ్చే వరల్డ్ కప్ కోహ్లీ లక్ష్యమని తేలిపోయింది. తొలి వన్డేలో రోహిత్ శర్మతో కలిసి 135 పరుగుల శతక భాగస్వామ్యం భారత ఇన్నింగ్స్ ను నిలబెట్టింది. కోహ్లీ సెంచరీ అయితే మరో లెవల్ అనిపించింది.



# ముచ్చల్‌కు ముందే ప్రేమ వ్యవహారం

క్రికెటర్ స్మృతి మంధానా, బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ పలాష్ ముచ్చల్ వివాహం చివరి నిమిషంలో ఆగిపోవడం తెలిసిందే. త్వరలోనే వీరిద్దరూ పెళ్లి పీటలు ఎక్కుతారని పలాష్ తల్లి ఇటీవల మీడియాకు తెలిపారు. కానీ పలాష్ ముచ్చల్ ముందే ప్రేమ వ్యవహారం నడిపించాడని, మంధానాను మోసం చేశాడంటూ లవర్‌తో జరిపిన చాటింగ్ స్క్రీన్ షాట్లు వైరల్ అయ్యాయి. వాస్తవానికి పలాష్ ముచ్చల్, స్మతి మంధానా నవంబర్ 23న వివాహం చేసుకోవాల్సి ఉంది. పెళ్లికి సంబంధించిన వేడుకలు రెండు, మూడు రోజులు ఘనంగా జరిగాయి. వారి హల్దీ, మెహందీ, సంగీత్ వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో చాలా వైరల్ అయ్యాయి. కానీ, అకస్మాత్తుగా వారి పెళ్లి వాయిదా పడిందనే వార్తలు వచ్చాయి. స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించింది. దీని కారణంగా, ఆయనను కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. స్మృతి తండ్రి ఆసుపత్రిలో ఉండటంతో, ఆ సమయంలో తాను పెళ్లి చేసుకోలేనంటూ మంధాన తన వివాహాన్ని వాయిదా వేసుకుందని సన్నిహితులు తెలిపారు. ఆ మరుసటి రోజే పలాష్ అస్వస్థతకు లోనయ్యాడని వార్తలు వచ్చాయి. ఇప్పుడు పెళ్లి వాయిదా పడిన తర్వాత



పలాష్ ముచ్చల్ తొలిసారి బయట కనిపించాడు. మ్యూజిక్ డైరెక్టర్ పలాష్ ముచ్చల్ విమానాశ్రయంలో కనిపించాడు. అతను పూర్తి బ్లాక్ ఔట్ ఫిట్ లుక్ లో కనిపించాడు. పలాష్ బ్లాక్ షర్ట్, ప్యాంటు ధరించాడు. చేతిలో పుస్తకం, ఫోన్‌తో కనిపించాడు. పెళ్లి వాయిదా తరువాత తొలిసారి పలాష్ ముచ్చల్ కనిపించడంతో వీడియో చాలా వేగంగా వైరల్ అవుతోంది.స్మృతి మంధాన, పలాష్‌ల పెళ్లి వాయిదా పడిన తర్వాత, పలాష్ క్రికెటర్ స్మృతిని మోసం చేశాడని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. పలాష్ ప్రేమించిన అమ్మాయితో చాట్ చేసినట్లు కూడా వైరల్ అయింది. దీనిపై పలాష్, స్మృతి మంధానా గానీ ఇంకా స్పందించలేదు. పలాష్ కజిన్ పలాష్‌కు మద్దతు ఇచ్చింది. పలాష్ తల్లి సైతం వారి పెళ్లి గురించి అప్‌డేట్ ఇచ్చింది. హిందుస్థాన్ టైమ్స్‌తో మాట్లాడుతూ, స్మృతి తండ్రికి ఆరోగ్యం బాగాలేని కారణంగా పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ మొదటగా చెప్పాడని ఆయన పలాష్ తల్లి అమితా తెలిపారు. స్మృతి మంధానకు తండ్రి అంటే చాలా ఇష్టమని, పలాష్ సైతం ఆయనను చాలా గౌరవిస్తాడని చెప్పారు. స్మృతితో ఉన్నట్లుగానే పలాష్‌తోనూ మంధాన తండ్రి ఎక్కువ సన్నిహితంగా ఉంటాడని తెలిపారు. స్మృతి, పలాష్‌ల పెళ్లి ఆగిపోయిందా, లేక వాయిదా వేశారా అనే విషయంపై ఇంకా క్లారిటీ లేదు. మంధాన కుటుంబం నుంచి పెళ్లి గురించి ఎలాంటి స్పందన లేదు. కానీ పలాష్ వైపు నుంచి మాత్రం వివాహ వేడుక త్వరలో జరుగుతుందని చెబుతున్నారు.

# రోహిత్, విరాట్ లేకుంటే 2027 ప్రపంచ కప్ గెలవలేం

### మాజీ భారత ఓపెనర్, దిగ్గజ ఆటగాడు క్రిస్ శ్రీకాంత్

భారత క్రికెట్ దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల అంతర్జాతీయ క్రికెట్ భవిష్యత్తు గురించి గత కొంతకాలంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా సిరీస్‌లలో వీరిద్దరూ అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తూ విమర్శకుల నోళ్లు మూయిస్తున్నారు. రోహిత్ ఆస్ట్రేలియా సిరీస్‌లో సెంచరీ చేయగా, తాజాగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో విరాట్ కోహ్లీ సెంచరీ సాధించాడు. ఈ ప్రదర్శనల నేపథ్యం మాజీ భారత ఓపెనర్, దిగ్గజ ఆటగాడు క్రిస్ శ్రీకాంత్ ఒక సంచలన ప్రకటన చేశారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండా భారత్ 2027 వన్డే ప్రపంచ కప్‌ను గెలవలేదు అని ఆయన బలంగా చెప్పారు. క్రిస్ శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానెల్ ద్వారా మాట్లాడుతూ.. రోహిత్, విరాట్ ప్రస్తుత ఆటతీరుపై ప్రశంసలు కురిపించారు. "విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వేరే లెవల్లో ఆడుతున్నారు. ఈ ఇద్దరు దిగ్గజాలు లేకుండా 2027 ప్రపంచ కప్ ప్రణాళికలు ఏవీ విజయవంతం కావు. టీమ్‌లో ఒక చివర రోహిత్, మరో చివర విరాట్ ఉండటం చాలా అవసరం" అని శ్రీకాంత్ అన్నారు. వారిద్దరి స్థానం గురించి ఎవరూ ఎలాంటి ప్రశ్నలు అడగాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. సౌతాఫ్రికాతో జరిగిన రాంచీ వన్డేలో వీరిద్దరి భాగస్వామ్యం ప్రత్యర్థి



జట్టుపై చూపిన ప్రభావం గురించి శ్రీకాంత్ వివరించారు. "ఒకవేళ రోహిత్, కోహ్లీ కేవలం 20 ఓవర్ల వరకు క్రీజ్‌లో ఉంటే, ప్రత్యర్థి జట్టు అప్పటికే మ్యాచ్‌లో ఓడిపోయినట్లే. సౌతాఫ్రికా విషయంలో అదే జరిగింది. వారిద్దరి బ్యాటింగ్‌తో ప్రత్యర్థులు మానసికంగా పూర్తిగా దెబ్బతిన్నారు" అని శ్రీకాంత్ విశ్లేషించారు. కేవలం ఒకే ఫార్మాట్‌లో ఆడుతున్నప్పటికీ రోహిత్, విరాట్‌ల నిబద్ధత, ఫిట్‌నెస్ గురించి శ్రీకాంత్ మాట్లాడారు. "వారు చాలా కష్టపడుతున్నారు. కేవలం ఒకే ఫార్మాట్ ఆడుతూ కూడా ఆ స్థాయి మానసిక దృక్పథాన్ని కొనసాగించడం అంత సులభం కాదు. వారి అంకితభావం గొప్పది" అని శ్రీకాంత్ మెచ్చుకున్నారు. క్రిస్ శ్రీకాంత్ అభిప్రాయం ప్రకారం.. రోహిత్, విరాట్ కోహ్లీ వారి ప్రదర్శన, ఫిట్‌నెస్‌తో 2027 ప్రపంచ కప్‌కు తమ స్థానాలను పక్కా చేసుకున్నారు. "మేము వారిద్దరి లేకుండా ప్రపంచ కప్‌ను గెలవలేము" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# క్రికెటర్ రిటైర్మెంట్‌పై వెనక్కి తగ్గొచ్చా?

టీ20 ప్రపంచ కప్ 2024 తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఫార్మాట్-నిర్దిష్ట రిటైర్మెంట్ ప్రకటించినప్పుడు, భారత అభిమానులకు ఇది సహజమైన చర్యగా అనిపించింది, కానీ మే 2025 వచ్చేసరికి, ఇద్దరు దిగ్గజాలు టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవడంతో మొత్తం భారత క్రికెట్ ప్రపంచం ఆశ్చర్యపోయింది. దీంతో టెస్ట్ అభిమానులు కోహ్లీ రిటైర్మెంట్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడంతో, ఒక ఆటగాడు ఎన్నిసార్లు అయినా రిటైర్మెంట్ తీసుకోవచ్చు. రిటైర్మెంట్, తిరిగి రావడానికి ఐసిసి ఎటువంటి పరిమితిని విధించలేదు. అంటే, ఆటగాడు కోరుకుంటే ఎన్నిసార్లు అయినా రిటైర్మెంట్ తీసుకోవచ్చు. ఎన్నిసార్లు అయినా జట్టులోకి



తిరిగి రావచ్చు. ఆటగాడు తిరిగి వచ్చే పరిస్థితిలో తన బోర్డు, సెలెక్టర్ల నుండి అధికారిక అనుమతి తీసుకోవాలని ఐసిసి చెబుతోంది. ఆడాలా వద్దా అనేది పూర్తిగా కొత్త టీమ్ మేనేజ్‌మెంట్, క్రికెట్ బోర్డు చేతుల్లో మాత్రమే ఉంటుంది. రిటైర్మెంట్ ఎల్లప్పుడూ వయస్సు కారణంగా తీసుకోరు. దీని వెనుక చాలా కారణాలు ఉండవచ్చు – ఫిట్‌నెస్ తగ్గిపోవడం, పనితీరు ఒత్తిడి, జట్టులో స్థానం గురించి అనిశ్చితి, వ్యక్తిగత కారణాలు, నిరంతరం ఆడుతూ ఉండటం వల్ల కలిగే మానసిక అలసట, వివాదం లేదా విమర్శలకు దూరంగా ఉండటం. ఆటగాళ్ళు కొన్నిసార్లు భావోద్వేగాలలో కూడా నిర్ణయాలు తీసుకుంటారు, తరువాత పరిస్థితులు



మారినప్పుడు తిరిగి రావడానికి మార్గం వెతుకుతారు. క్రికెట్ చరిత్రలో, ఆటగాళ్ళు పదేపదే రిటైర్మెంట్ తీసుకున్న, అన్నిసార్లు తిరిగి వచ్చిన అనేక ఉదాహరణలు ఉన్నాయి. షాహిద్ అఫ్రిది అత్యధిక సార్లు రిటైర్ అయిన ఆటగాడు. అఫ్రిది 2006లో టెస్ట్ క్రికెట్ వదిలేశాడు, ఆ తర్వాత కొన్ని నెలల్లో తిరిగి వచ్చాడు. 2011లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు, కానీ మళ్ళీ తిరిగి వచ్చాడు. అతని కెరీర్ రిటైర్మెంట్– రిటర్న్ కథలా ఉంది. మొహమ్మద్ అమీర్ 2020లో రిటైర్మెంట్ తీసుకుని 2024లో తిరిగి వచ్చాడు. 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అమీర్, టీ20 ప్రపంచ కప్ 2024 కోసం తిరిగి రావాలని ప్రకటించి మళ్ళీ చర్చల్లోకి వచ్చాడు. బెన్ స్టోక్స్ 2022లో వన్డేల నుంచి రిటైర్ అయ్యాడు, కాని 2023 ప్రపంచ కప్‌లో ఇంగ్లాండ్‌ను రక్షించడానికి మళ్ళీ వచ్చాడు. కెవిన్ పీటర్సన్ 2011లో వైట్ బాల్ రిటైర్మెంట్ తీసుకున్నాడు. కొన్ని నెలల తర్వాత తిరిగి వచ్చాడు. ఆటగాడి తిరిగి రావడానికి ఎటువంటి ఆంక్షలు విధించలేదు. ఇది పూర్తిగా సెలెక్టర్లు, బోర్డు, ఆటగాడి ఇష్టతపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి, ఈ రోజు ఒక ఆటగాడు రిటైర్ అయితే, ఈ నిర్ణయం ఎల్లప్పుడూ అంతిమం కాదని అభిమానులు అర్థం చేసుకోవాలి, తిరిగి రావడానికి మార్గం ఎల్లప్పుడూ తెరిచే ఉంటుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను కోహ్లీ గొప్పగా ప్రారంభించాడు. టెస్టు క్రికెట్‌కు తిరిగి వస్తాడా అనే ప్రశ్నకు స్పష్టమైన ముగింపు పలికాడు. మొదటి వన్డేలో 135 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన తర్వాత, తాను ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌పై పూర్తి స్థాయిలో దృష్టి పెడతానని కోహ్లీ స్పష్టంగా చెప్పాడు. "ఇలానే ఉంటుంది, నేను ఒకే ఫార్మాట్‌లో ఆడుతున్నాను" అని కోహ్లీ ప్రకటన తన భవిష్యత్తు ప్రణాళికలను స్పష్టంగా వివరిస్తుంది.



# పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04:**

గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలనే లక్ష్యంగా పెట్టుకుని పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి రూరల్ సీఐ కార్యాలయంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు గురువారం బెల్లంపల్లి. ఏసీపీ రవి కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో బెదిరింపులు, గుంపులుగా తిరగడం, అభ్యర్థులపై ఒత్తిడి తేవడం, మద్యం, డబ్బులు, బహుమతులు పంపిణీలో పాల్గొనడం, పోలింగ్ బూతుల వద్ద కలహాలు సృష్టించడం వంటి ఏ రకమైన అక్రమ చర్యలు జరిగినా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. శాంతి భద్రతలు భంగం కలిగించే ప్రయత్నాలు, స్థానిక కలహాలు, గుంపుల రాజకీయాలు, అభ్యర్థులపై దౌర్జన్యం చేయడం నేరం అని సూచించారు. చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడిన పీడీ యాక్ట్ సహా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సిఐ సిహేచ్ హనోక్, బెల్లంపల్లి టౌన్ సీఐ శ్రీనివాస్ రావు, తాండూర్ సీఐ దేవయ్య, సబ్ డివిజన్ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యం

### స్వతంత్ర అభ్యర్థి బంధారపు నవీన్ గౌడ్ (దాత)



**వలిగొండ డిసెంబర్ 04 అక్షరకలం**

:రెడ్లరేపాక గ్రామాన్ని అభివృద్ధి చేయడం తన ప్రధాన లక్ష్యమని స్వతంత్ర అభ్యర్థి బందారపు నవీన్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్లరేపాక గ్రామం అభివృద్ధిలో వెనకంజలో ఉందని,గ్రామ అభివృద్ధి పరచడం తన లక్ష్యమని,ఆర్థిక స్వలంబన కోసం తాను రాజకీయాలలోకి రాలేదని,గ్రామ అభివృద్ధి కోసం,ప్రజల సమస్యలు తీర్చడానికి మాత్రమే తాను బరిలో ఉంటునాని అన్నారు.అందుకోసం గ్రామ ప్రజల ఆధారాభిమానాలు తమపై ఉంచాలని కోరుతూ తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నానని తెలిపారు. తనని ఆశీర్వదించి,గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకెళ్తున్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

**అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 4**

కొత్తగూడెం మండలం అని శెట్టిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు.హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద



హెల్ప్ డెస్క్ ఏర్పాటు చెయ్యాలని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04:**



రాష్ట్రంలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలుగా జరగనున్న పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల చివరి విడత నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. 3వ విడతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధన 15 ప్రకారం ఎన్నికల ప్రకటన, ఫారాలు జారీ చేయాలని, ఉప సర్పంచ్ ఎన్నిక పరోక్షంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, ఫారం 14, 20 వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో నెలకొన్న సమస్యలు, అందిన ఫిర్యాదుల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. నివేదికలు, టి - పోల్ ఎంట్రీలు, రికార్డులు, మిస్ మ్యాచ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో 306 గ్రామపంచాయతీలు, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులకు, సిబ్బందికి తగు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 6 మంది సర్పంచ్ లు, 268 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, టి - పోల్ ఎంట్రీ, లు పూర్తిగా మ్యాచ్ అయ్యాయని తెలిపారు. 72 వెబ్ కాస్టింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, 26 సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ సంబంధిత హ్యాండ్లింగ్ పంచాయతీ కార్యదర్శి పరిధిలో ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ పాకింగ్ ప్యాకింగ్, నిర్వహణ బాధ్యతలు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి కేటాయించడం జరిగిందని తెలిపారు. అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, స్టేజ్ 2 ఆర్ఓల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. సర్పంచ్ స్థానాల ఎన్నిక మొదటి విడతలో 6 స్థానాలు ఏకగ్రీవం కాగా, 3 స్థానాలలో నామినేషన్లు రాలేదని, 81 స్థానాలలో పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి, పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి గణపతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఏకగ్రీవలలోను ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు "ఎన్నికల ప్రవర్తన నియమావళి"

**-ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగాలి**

**ఫారం 10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలి**

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని**



**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**



ఏకగ్రీవ గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలని ఆమె చెప్పారు. గురువారం ఆమె హైదరాబాద్ నుండి జిల్లాలకు కేటాయించబడిన ఎన్నికల పరిశీలకులు, జిల్లాల కలెక్టర్లు, పంచాయితీ రాజ్, పోలీస్ అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్టేజ్ 2, జోనల్ అధికారులకు శిక్షణ , సర్వీస్ ఓటర్లు, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లు, వెబ్ కాస్టింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ తదితర అంశాలపై కమిషనర్ ఆయా జిల్లాల వారీగా సమీక్షించారు. రాష్ట్రంలోని కొన్ని గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైనప్పటికీ ఎన్నికలు ముగిసే వరకు అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు ఉంటుందని తెలిపారు.ఎన్నికలకు సంబంధించి అన్ని నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. ఫారం -10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐ ఏ ఎస్ అధికారిణి కొర్రా లక్ష్మీ, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, అదనపు ఎస్పీ రమేష్, పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

## చలి కాలంలో పొగ మంచు కారణంగా డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ..

**నల్లగొండ అక్షర కలం**

చలి కాలం నేపథ్యంలో పొగమంచు వలన ప్రయాణం సమయంలో రోడ్డు పైన వాహనాలు, పాదచారులు, జంతువులు, మరియు సిగ్నల్స్ సరిగ్గా కనిపించవు. ఈ కాలంలో డ్రైవర్లు ముందు ఉన్న వాహనాలు,ఆగి ఉన్న వాహనాలు ఎంత దూరం ఉన్నాయో అంచనావేయడం కష్టం అవుతుంది. ఈ చలి కాలంలో డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చునని జిల్లా ఎస్పి గారు ఒక్క ప్రకటనలో తెలిపారు.

ప్రమాదాల నివారణకు

ఈ క్రింద తెలిపిన సూచనలు పాటిస్తూ గమ్యాన్ని చేరుకోవాలి..

1. గమ్యస్థానానికి వెళ్ళవలసిన క్రమంలో కొద్దిగా ముందుగానే బయలుదేరండి.

(పొగమంచు వలన ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది కనుక ముందుగా బయలుదేరితే డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తొందరగా వెళ్ళాలనే ఆలోచనను నివారించవచ్చు).

2. అతివేగాన్ని మరియు ఓవర్ టేకింగ్ నివారించండి (ముందుగా ఉన్న వాహనాలు మరియు రోడ్డు కనిపించకపోవడం వలన మరియు వేగంగా వెళ్ళడం వలన వాహనం కంట్రోల్ తప్పే ప్రమాదం మరియు ఓవర్ టేకింగ్ వలన ముందున్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనావేయడం కష్టం).

3. లోబీమ్ లైట్లను వాడండి . (పొగ మంచు వలన హై బీమ్ లైట్ల నుండి వచ్చే కాంతి విచ్ఛిన్నమై ముందు చూడడం కష్టం అవుతుంది. లోబీమ్ లైట్లు ఉండటం వలన వెనుక లైట్లు, మిగతా వాహనదారులకు క్లియర్ గా మీ వాహనం ఎంత దూరంలో ఉందో తెలుస్తుంది. ఫాగ్ లైట్లు ఉన్న యెడల, వాటిని వాడవలసినదిగా విజ్ఞప్తి).

4. ముందు ఉన్న వాహనానికి మీ వాహనానికి మధ్య సురక్షిత దూరాన్ని ఉంచండి.

(దాని వలన ముందున్న వాహనం సడన్ బ్రేక్ వేసినా మరియు వాహనం ఎక్కడ ఉందో అంచనా వేయడంలో తప్పు జరిగినా, ముందున్న వాహనాన్ని ఢీకొట్టడాన్ని నివారించవచ్చు).

5. నిర్దేశించబడిన లేన్లలో వాహనాన్ని నడపండి.

(ఇష్టం వచ్చినట్లు లేన్ క్రమశిక్షణ లేకుండా నడపడం వలన ముందున్న వాహనాలను గుర్తించడం కష్టం అవుతుంది).

6. వాహనాన్నినడిపేటప్పుడు కొద్దిగా కిటికీ అద్దాలను దించండి. (అద్దాలను దించడంవలన పొగమంచు ఒకేదగ్గర కేంద్రీకృతం కాకుండా విచ్ఛిన్నం అవుతుంది. దాని వలన డ్రైవర్ దృష్టి మెరుగు పడుతుంది ).

7. కొన్నిసార్లు పొగమంచు ఎక్కువ ఉన్న ప్రాంతాలలో కాసేపు వాహనాన్ని ఆపి మరల వాహనాన్ని నడపండి

(మీకు ముందు ఉన్న వాహనాలు, రోడ్డు సరిగ్గా కనిపించకపోతే వాహనాన్ని నడపవద్దు. లేనియెడల ముందున్న వాహనం ఎంతదూరం ఉందో అంచనా వేయడం కష్టం. గమ్యస్థానానికి వెళ్ళే తొందరలో తప్పులు చేయవద్దు).

8. మీ వాహనం ముందు కిటికీ అద్దాలను వెనుక ఉన్న అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి

(పొగమంచు అద్దాలను కవర్ చేయడం వలన దృష్టి తగ్గుతుంది. మీ వాహనం యొక్క వైపర్లను, డీఫ్రాస్టర్లను అవసరాన్ని బట్టి వాడుతూ అద్దాలను క్లియర్ గా ఉంచండి).

9. ముందుగా ఇన్డికేటర్లను ఉపయోగించండి

(మీరు ఎటువైపు వెళుతున్నారో వెనుక వచ్చే వాహనానికి ముందుగా తెలిసేటట్లు జాగ్రత్త తీసుకోండి. లేని యెడల వెనుక వచ్చే వాహనం ముందున్న వాహనం ఎటు వెళుతుందో అంచనావేయడంలో తప్పు చేయవచ్చు. వెనుక వచ్చే డ్రైవర్లకు కొంత సమయం ఉండేటట్లు ఇండికేటర్లతో సిగ్నల్ ఇవ్వండి)

10. సడన్ బ్రేకింగ్ వేయడాన్ని నివారించండి.

(చలికాలంలో రోడ్డు తడిగా ఉండటంవలన వాహనాలు స్కిడ్ అవడం మరియు స్లిప్ అవ్వడం జరుగుతుంది. నిర్దిష్ట స్పీడ్ తో వాహనాలను నడపడం వలన, స్లిప్పరీ రోడ్ల నుండి వాహనాలు స్కిడ్ కాకుండా నివారించవచ్చు. సడన్ బ్రేక్ లు వేయడం వలన స్లిప్పరీ రోడ్ మీద వాహనం అదుపు తప్పేప్రమాదముంది. అందుచేత బ్రేక్ లను నెమ్మదిగా అప్లయ్ చేయండి).




అక్షర కలం
తెలుగు దినపత్రిక

# పోస్టల్ బ్యాలెట్ నిర్వహణకు ఫెసిలిటేషన్ సెంటర్‌ల నందు పకడ్బందీగా ఏర్పాట్లు

## చేయాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్

అక్షర కలం సూర్యాపేట



గురువారం హైదరాబాద్ నుండి జిల్లాలకు కేటాయించబడిన ఎన్నికల పరిశీలకులు, జిల్లాల కలెక్టర్లు, పంచాయితీ రాజ్,



పోలీస్ అధికారుల తో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్టేజ్ 2, జోనల్ అధికారులకు శిక్షణ , సర్వీస్ ఓటర్లు, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లు, వెబ్ కాస్టింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ తదితర అంశాలపై కమిషనర్ ఆయా జిల్లాల వారీగా సమీక్షించారు. రాష్ట్రంలోని కొన్ని గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికైనప్పటికీ ఎన్నికలు ముగిసే వరకు అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు ఉంటుందని తెలిపారు.ఎన్నికలకు సంబంధించి అన్ని నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. ఫారం -10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ కు కలెక్టరెట్ వి సి హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్ పి కే నరసింహ లతో కలిసి జిల్లా ఎన్నికల పరిశీలకులు రవి నాయక్ హాజరైనారు. వీడియో కాన్ఫి రెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల పరిశీలకులు రవి నాయక్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ జారీ పకడ్బందీగా నిర్వహించాలని , ఫెసిలిటేషన్ సెంటర్ ల నందు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ జారీ చేయగానే మార్కుడ్ కాపీలో మార్క్ చేయాలని,ప్రతిరోజు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత డ్రాఫ్ట్ బాక్స్ లను జాగ్రత్తగా భద్రపరచాలని, అధికారులకు సూచించారు.తదుపరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారీగా ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ పేపర్లు సంబంధిత ఎంపిడిఓ కార్యాలయం లకు పంపటం జరిగిందని, పి ఓ లకు మొదటి విడత శిక్షణ పూర్తి అయిందని రెండో విడత శిక్షణ త్వరలో ఇస్తామని, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ కొరకు ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించామని తెలిపారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు, సిబ్బందికు, సర్వీస్ ఓటర్ల కొరకు వారి సొంత మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటుచేయడం జరిగిందని మొదటి విడత జరిగే 8 మండలాల్లో డిసెంబర్ 6 నుండి డిసెంబర్ 9 వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించెకునేందుకు ఏర్పాట్లు చేశామని, రెండో విడత జరిగే 8 మండలాల్లో డిసెంబర్ 7 నుండి డిసెంబర్ 10 వరకు అలాగే మూడో విడత జరిగే 7 మండలాల్లో డిసెంబర్ 10,12,13,15 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించెకునేందుకు ఎంపిడిఓ కార్యాలయం లలో పెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాట్లు చేశామని వివరించారు. ఎన్నికలు సిబ్బందిని, సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు జోనల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్ ను నియమించి రూట్ మ్యాప్ తయారు చేశామని, కౌంటింగ్ జరిగేటప్పుడు వెబ్ క్యాస్టింగ్ చేస్తామని,మైక్రో అబ్జర్వర్స్ కు డిసెంబర్ 6 న శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు.ఒకే గ్రామ పంచాయతీ కి సంబంధించి రెండు ప్రాంతాలలో పోలింగ్ జరిగితే పోలీస్ బందోబస్త్ మధ్య ఒకే ప్రాంతానికి బ్యాలెట్ బాక్స్ లను తరలించి ఓట్లు లెక్కింపు చేస్తామని అన్నారు.సర్పంచ్, వార్డు సభ్యులకు ఓట్ల లెక్కింపు పూర్తి అవ్వగానే వెంటనే ఉప సర్పంచ్ ఎన్నిక జరపాలని అధికారులకి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫి రెన్స్ కు అదనపు ఎస్పి ప్రసన్న కుమార్, జడ్పీ సి ఈ ఓ వివి అప్పారావు, డి పి ఓ యాదగిరి, డి ఎల్ పి ఓ నారాయణ రెడ్డి, నోడల్ అధికారులు, తదితరులు హాజరైనారు.

## నిరంతరాయంగా కొనసాగుతున్న టీఎన్జీవో సభ్యత్వ నమోదు





అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04:

జిల్లాలో టీఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి తెలిపారు. టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, మంచిర్యాల రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి ఏ సతీష్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై, సభ్యులచే సభ్యత్వ నమోదు చేపట్టారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఐటిఐ విభాగంలో మొత్తం 104 మంది ఉద్యోగులు సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, జిల్లాల్లో అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు నిరంతరాయంగా కష్టపడి, అన్ని శాఖల ఉద్యోగుల నుండి డిసెంబర్ 10 లోపు సభ్యత్వం పూర్తిచేసి, రాష్ట్రంలోనే జిల్లాను ఆదర్శంగా నిలపాలని కోరారు. జిల్లాలోని ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఉన్న టీఎన్జీవో జిల్లా శాఖ సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా మాజీ సంయుక్త కార్యదర్శి వై రమేష్, ఉపాధ్యక్షులు శ్రీధర్ రాజు, సంయుక్త కార్యదర్శి పద్మలత, మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్ ప్రశాంత్, ఉపాధ్యక్షులు ప్రకాష్, ఐటిఐ, రెవెన్యూ, వైద్యశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పెన్షన్ సమస్యపై మరోమారు గలమెత్తిన పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04:



జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్ సమస్యపై గురువారం మరోమారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గళమెత్తి, పార్లమెంట్ దృష్టికి రిటైర్డ్ కార్మికుల సమస్యలు తీసుకువెళ్లారు. ఆయన గత సమావేశంలో ఇదే అంశాన్ని లేవనెత్తిన విషయాన్ని గుర్తుచేస్తూ, మాజీ కార్మిక, గనుల శాఖ మంత్రి కాకా వెంకటస్వామి ప్రవేశపెట్టిన పెన్షన్ పథకం 30%-%35 సంవత్సరాలైనా సరైన రీతిలో అప్ డేట్ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ ఇప్పటికీ 500 %-%1000 రూపాయల మధ్యే ఉండడం తీవ్రమైన అన్యాయం అని పేర్కొంటూ, గతంలో సీఎంపిఎఫ్ కి టన్నుకు 20 రూపాయలు కేటాయించినప్పటికీ పెన్షన్ రివిజన్ అమలు కాలేదని తెలిపారు. ప్రస్తుత జీవన వ్యయం 8000%-%10,000 రూపాయల వరకు పెరిగిన నేపథ్యంలో కనీసం 10,000 రూపాయలు పెన్షన్ ఇవ్వడం అత్యవసరమని డిమాండ్ చేశారు. రిటైర్డ్ కార్మికులు కోర్టులో కేసు వేసి, న్యాయం కోసం పోరాడుతున్న విషయాన్ని సైతం ఆయన వివరించారు. సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సరైన న్యాయం చేయాలని, సీఎంపీఎఫ్ పై తక్షణ చర్యలు తీసుకోవాలని స్పీకర్ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణి రిటైర్డ్ కార్మికుల పెన్షన్ సమస్యను పార్లమెంట్ సమావేశంలో ప్రస్తావించి, కార్మికుల గోడును పార్లమెంట్ సమావేశంలో వినిపించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కృషికి సింగరేణి వ్యాప్తంగా రిటైర్డ్ కార్మికులు హర్ష వ్యక్తం చేశారు.

## గుండెపోటుతో ఒరిస్సా కార్మికుడు మృతి

చిట్యాల : అక్షర కలం, ( డిసెంబర్ 4)



నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని ఒరిస్సా కు చెందిన వలస కార్మికుడు గుండెపోటుతో మృతి చెందాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రం లోని జాజ్పూర్ జిల్లా జలాల్పూర్ మండలం, నరకందాపూర్ గ్రామానికి చెందిన మనోజ్ జెన (42) వృత్తిరీత్యా చిట్యాల పట్టణ కేంద్రంలోని ఐడియల్ కంపెనీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఈనెల 3న తాను పనిచేసే కంపెనీ రూములో నిద్రిస్తుండగా రాత్రి ఒంటిగంట తర్వాత అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో తనతో పాటు రూమ్ లో ఉన్న నరేష్ జన మరియు లేబర్ కాంట్రాక్టర్ రాజేష్ జన లు వెంటనే చికిత్సలో నిమిత్తం నార్కెట్ పల్లి కామినేని ఆసుపత్రికి తరలించగా తెల్లవారుజామున రెండున్నర గంటలకు వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారణ చేశారని ఈ మేరకు మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు.

## ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ సామరస్యంగా ఉండాలి

చిట్యాల : అక్షర కలం, (డిసెంబర్ 4)

చిట్యాల మండలం పరిధిలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల రిత్యా ప్రతి ఒక్కరూ ఎలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా ఎన్నికల నిబంధనలను అనుసరించి నడుచుకోవాలని చిట్యాల ఎస్సై ఎం రవికుమార్ అన్నారు. గురువారం చిట్యాల మండలంలోని సుంకేనపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులకు ఎన్నికలకు సంబంధించిన ముఖ్య సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ శాంతియుతంగా వ్యవహరించాలని, ఎలాంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడకుండా సామరస్యం పాటించాలన్నారు. చట్ట వ్యతిరేక విధానాలను అవలంబిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

### నామినేషన్ కేంద్రాలలో వద్ద పటిష్ట భద్రత

అక్షర కలం నల్గొండ

మూడో విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా కొండమల్లెపల్లి మండలం కోల్ముంతల్ పహాడ్ తండాలోని సర్పంచి ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్ ప్రక్రియ, భద్రత గురించి అక్కడ అధికారులతో అడిగి తెలుసుకుని నామినేషన్



కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తు లను పంపవద్దని అన్నారు.అభ్యర్థులు ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరి గేలా అన్ని భద్రతాపరమైన ఏర్పాట్లు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలని పాటించాలని ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు.ఎస్పి గారి వెంట డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బిసిఐ రాము,కొండమల్లపల్లి సిఐ నవీన్ కుమార్, ఎస్.ఐ అజ్మీరా రమేష్ సిబ్బంది, తదితరులున్నారు.



## సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా దంతూరి సత్తయ్య బాధ్యతలు స్వీకరణ

### – ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష హాజరు



నకిరేకల్ నియోజకవర్గం, : అక్షర కలం ( డిసెంబర్ 04)

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట అదనపు కోర్టు కి సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా దంతూరి సత్తయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ.మస్జిద్ అధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష హాజరయ్యారు. అనంతరం వారూ మాట్లాడుతూ జ్యుడిషియల్ వ్యవస్థలో నిబద్ధతతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ అవకాశాలు ఉంటాయని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మాతో పాటు కలసి పని చేసిన ఉన్నత హోదాలో వెల్లినందున సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ యాపాల కృష్ణ రెడ్డి, కంపాటి యాదగిరి, జినుకల ప్రభాకర్, కేమా రామదాసు, ఉయ్యాల హనుమంతు గౌడ్, బర్ల డేవిడ్, నకిరేకంటి మోగులయ్య, యాదాసు యాదయ్య, దినేష్ కుమార్, మామిడి వెంకట్ రెడ్డి, నోముల స్వామి, ఏళ్ల శ్రీశైలం, కూనురూ శ్రీనివాస్, ఎండీ.అజిజోద్దిన్, మహిళ న్యాయవాది రజియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

ఖమ్మం,

ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో కొనసాగుతున్న రెండో విడత కొనసాగు తున్నస్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ పక్రియలో భాగంగా నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీజ గురువారం పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలు, నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ విధానాన్ని నామినేషన్ దరఖాస్తుల ఆమె సమీక్షించారు.నామినేషన్ పక్రియ పారదర్శకంగా, దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగించేందుకు అవసరమైన సలహాలు,సూచనలు అధికారులు,సంబంధిత సిబ్బందికి ఇచ్చారు.అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాస్,ఎంపిఓ రవీంద్ర ప్రసాద్,గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

## . జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో డిసెంబర్ 21 వ తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.

# అధ్యక్ష పదవి నుండి చెన్నం హనుమంతు ని తొలగించి ఏకగ్రీవ ఎన్నిక ఎడారి శివరామకృష్ణ...



అక్షర కలం/భద్రాచలం

బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ%ొ% నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా పదవి స్వీకరించిన ఎడారి శివరామకృష్ణ కు అభినందనలు తెలిపిన ప్రెస్ క్లబ్ సభ్యులు%ొ. %ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎడారి శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ యొక్క నియమాలను, నిబంధనలను పాటించకపోవడం లేదా అవిధేయత చూపడం. ప్రవర్తనలో మార్పు, నిర్లక్ష్యం, పనితీరు పట్ల శ్రద్ధ లేకపోవడం వంటి లక్షణాలతో ఉన్నవారిని తక్షణమే తొలగించడం జరుగుతుంది. అంతేకాకుండా నేను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గా పదవి స్వీకరించానని సభాముఖంగా తెలియజేస్తూ మరియు భవిష్యత్తులో మీడియా అంటే ఒక నమ్మకాన్ని ప్రజల్లో సృష్టించాలని అంకితభావంతో పదవి బాధ్యతలు స్వీకరించి ఈ నమ్మకాన్ని వృధా చేయనని ఆయన పేర్కొన్నారు.

# స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివసేనా రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు




హైదరాబాద్:డిసెంబర్ 4, ( అక్షర కలం న్యూస్):

డిప్యూటి డైరెక్టర్ జి . రవీంధర్ జే. రాజశేఖర్ రెడ్డి ఎన్ ఐ ఎస్ క్రికెట్ కోచ్, జనరల్ సెక్రటరీ ఎస్ టి జి సి ,మరియు డాక్టర్ రామ చంద్రుడు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ జి ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఫెలిస్ట్రేటర్ సిస్టర్ రెడ్డి లు కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వరి కొయ్యాలను తగలబెట్టొద్దు:

నాంపల్లి: అక్షర కలం

రైతులు వరి,పత్తి పంటలు కోసిన తర్వాత పంట వ్యర్థాలను రైతులు పొలాల్లోనే కాల్చడం వల్ల తీవ్ర వాయు కాలుష్యానికి దారితీస్తుంది. పంట వ్యర్థాలు కాల్చడం వల్ల భూమిలో సేంద్రీయ కర్బనశాతం తగ్గుతుంది.ఈ విధంగా చేయడం వల్ల కొంత కాలనికి భూమి నిస్సారంగా మారుతుంది.భూతాపం వల్ల కరవు పరిస్థితులు తలెత్తుతున్నాయి.వాతావరణంలో కార్బన ఉద్గారాలు పెరిగి ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి.పంట వ్యర్థాలను ఇలా చేయండిడీకంపోజర్? సాయంతో పంట వ్యర్థాలు కుళ్లిపోయేలా చేయొచ్చుపంట కోత కోసిన తర్వాత వ్యర్థాలను భూమిలో కలియదున్నేయాలిఇలా చేయడం వల్ల అవి కుళ్లి భూమి మరింత సారవంతం అవుతుంది.పంటవ్యర్థాలు పున:వినియోగిస్తే బహుళ ప్రయోజనాలున్నాయి.నేలను సారవంతంగా చేసుకోవచ్చు. వాటి నుంచి భాస్వరం, నత్రజనిలను సహజంగా అందివ్వవచ్చు అని తెలిపారు.



# ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు చిరస్మరణీయం...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాన భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య



వర్ధంతి కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి



కిషన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా యువజన క్రీడ సేవల అధికారి హనుమంత్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఇతర అధికారులతో కలిసి హాజరై, రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04:

రాష్ట్రంలో రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో 3వ విడత నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



తెలిపారు. గురువారం జిల్లాలోని భీమారం మండలంలో భీమారం, పోలంపల్లి, ఆరేపల్లి గ్రామాలకు భీమారం



గ్రామపంచాయతీ, బూర్గుపల్లి, నర్సింగాపూర్ (బి) గ్రామాలకు బూర్గుపల్లి గ్రామపంచాయతీ, దాంపూర్, ధర్మారం, కాజిపల్లి గ్రామాలకు కాజిపల్లి గ్రామపంచాయతీ లలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, సిఐ నవీన్ లతో కలిసి సందర్శించి నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించడంతో పాటు సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ సేవలు త్వరగా అందించేందుకు కృషి

## – సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ కే గోవర్ధన్

మందమర్రి/ చెన్నూరు డిసెంబర్ 04 అక్షర కలం ప్రతినిధి:-

ఉద్యోగులకు జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ సేవలను త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నామని సీఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ కే. గోవర్ధన్ తెలిపారు. గురువారం ఏరియాలోని జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం రాధాకృష్ణ అధ్యక్షతన సీఎంపిఎఫ్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ గోవర్ధన్ మాట్లాడుతూ.. సీఎంపీఎఫ్ పెన్షన్లకు సంబంధించిన లావాదేవి లు అన్నీ సి కేర్స్ పోర్టల్ తో మాత్రమే జరుగుతున్నట్లు తెలిపారు. అదే విధంగా కొత్తగా సీఎంపీఎఫ్ పెన్షన్ కి సంబంధించిన క్లెయిమ్స్ త్వరగా పూర్తి చేయడానికి ప్రయాస అనే పద్ధతిని తీసుకు వచ్చామన్నారు. బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీఎంపిఎఫ్ పెన్షన్ కు సంబంధించిన క్లైమ్ లు చెల్లింపు చేస్తున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సీఎంపీఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చునని తెలిపారు. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు




తీసుకుంటున్నామన్నారు. ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ.. ఈ ప్రయాస్ విధానంతో సీఎంపీఎఫ్, పెన్షన్ నకు సంబంధించిన సమస్యలు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తూ, చర్యలు తీసుకున్న అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం జిఎల్ ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, సీఎంపిఎఫ్ రీజనల్ కార్యాలయ సిబ్బంది, గనుల సంక్షేమ అధికారులు, క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శిశు విక్రయాలు , బాల్య వివాహాలు , అక్రమ దత్తత పై బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు...

అక్షర కలం నాగార్జున సాగర్ ః

నందికొండ మున్సిపాలిటీ కార్యాలయం లో గురువారం నాడు మున్సిపల్ కమిషనర్ చింతా వేణు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రతి నెల మొదటి శు క్రవారం రోజున కమిటీ సమావేశాలు నిర్వహించాలని ,బాలల పరిరక్షణ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం ,బాధ్యతలు తెలియజేస్తూ ప్రధానంగా శిశు విక్రయాలు. బాల్యవివాహాలు .అక్రమ దత్తత , బాలల పై లైంగిక వేధింపులు అరికట్టాలని , బాలల సమస్యలపై చర్చించి అట్టి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బాలల పై లైంగిక వేధింపులు మరియు బాలల హక్కుల ఉల్లంఘనలు జరిగిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098,పోలీస్ 100 ,కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, తదుపరి తల్లిదండ్రులు కోల్పోయిన 18 సంవత్సరముల లోపు బాలలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రులు కలిగిన బాలలు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బాలలకు స్పాన్సర్షిప్ ద్వారా ప్రతినెల రూపాయలు 4000 ఆర్థిక సహాయం పొందవచ్చు అని తెలియజేయడం జరిగింది. సంతానం లేని దంపతులు ఐసిడిఎస్ కార్యాలయం ద్వారా అప్లికేషన్ పెట్టుకొని పిల్లలను దత్తత తీసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సి.డి.పి.ఓ శాంతి , ఎ సి డి పి ఓ సువర్ణ , సూపర్వైజర్ రమాదేవి, డి.సి.పి.ఓ. గణేష్ , ఎల్ సి పి ఓ వెంకన్న , డి సి పి యు మహేష్, రమణి, టి.ఎం.టి. పద్మ , వార్డు ఆఫీసర్స్ మరియు ఆర్ పి లు పాల్గొనడం జరిగింది.





# వైభవంగా శ్రీశ్రీశ్రీ కడప రాయుడు జాతర మహోత్సవాలు : - తరలి వచ్చిన భక్త జనం..



(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, డిసెంబర్, 04)

ధన్వాడ: నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలో గున్మకుల గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ కడప రాయుడు స్వామి వారి జాతర మహోత్సవాలు గురువారం కన్నుల వైభవంగా ప్రారంభమయ్యాయి. కడప రాయుడు ఉత్సవాల సందర్భంగా ధన్వాడ,, మరికల్, మక్తల్, ఊట్కూర్, నారాయణపేట, దామరగిద్ద, మద్దూర్, నర్వా, వివిధ మండలాల్లోని వివిధ గ్రామాల భక్తులు, ప్రజలు భారీ సంఖ్యలో జాతర మహోత్సవాలకు హాజరయ్యారు. జాతరలో భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటులను ఘనంగా నిర్వహించారు. ఈ జాతర వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. జాతర సందర్భంగా భక్తులు మొక్కుబడులను తీర్చుకున్నారు.

# ఇల్లందు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు న్యాయవాది సువర్ణపాక సత్యనారాయణ దిండిగాల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరిక.



ఇల్లందు / అక్షర కలం.

ఇల్లందు మండలానికి చెందిన ఆదివాసి గిరిజన కాంగ్రెస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకుడు న్యాయవాది అయిన సువర్ణ పాక సత్యనారాయణ ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దిండిగాల రాజేందర్, సువర్ణపాక సత్యనారాయణ లు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ పల్లెలను అభివృద్ధి పదంలో సాగించారని రైతులను బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజల గుండెల్లో నిలిచారని వారు కొనియాడారు. మళ్లీ రానున్నది బి ఆర్ ఎస్ పార్టీ అని కెసిఆర్ పాలనలో ప్రతి పల్లె అభివృద్ధి చెందిందని ప్రతి ఇంటికి సంక్షేమ పథకం చేరిందన్నారు కాంగ్రెస్ పాలనలో పల్లెల్లో అభివృద్ధి ఆగిందని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ కేసీఆర్ సువర్ణ పాలన గురించి తలుచుకుంటున్నారని మళ్ళీ ఎప్పుడు వస్తాడా కేసీఆర్ అని ఎదురు చూస్తున్నారని వారు తెలిపారు ఈ సమావేశంలో తిలక్ నగర్ సర్పంచ్ అభ్యర్థిగా సువర్ణపాక సత్యనారాయణ ఆమోదం జరిగిందని వారు తెలిపారు పార్టీలో చేరిన వారిలో కల్తి వినోద్ తాటి బాస్ వెంకటేష్ రాంబాబు తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు సుదర్శన్ రంగనాథ్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ జబ్బార్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ రబీ స్థానిక నాయకులు ఎండి ముస్తఫా సదరం మహేష్ పోతిరెడ్డి సారంగపాణి వెంకట్ రామ్, బోదు గడ్డ వెంకన్న, స్టాలిన్, నరసయ్య, నాగరాజు, సారం మహేష్,చిన్నారి నాను, వెంకటేష్,కృష్ణవేణి,కుమార్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# 15 వ బెటాలియన్ లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి.

అక్షర కలం/ సత్తుపల్లి

సత్తుపల్లి మండలం బి.గంగారం లో గల 15 వ బెటాలియన్ నందు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలను బెటాలియన్ కమాండెంట్ ఎన్ పెద్దబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ పోలీస్ అధికారులు,సిబ్బంది రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రోశయ్య ప్రజాసేవ ,రాజకీయ ప్రస్థానం, పరిపాలన నైపుణ్యాలను స్మరించుకుంటూ అధికారులు ,సిబ్బంది అందరూ రెండు నిమిషాలు నిశ్శబ్ద ప్రార్థన నిర్వహించారు. కమాండెంట్ రోశయ్య విలక్షణ సేవలను గుర్తు చేసుకుంటూ ప్రజల పట్ల కర్తవ్యం పరిపాలనలో ఆయన చూపిన నిబద్ధతను స్ఫూర్తిగాతీసుకోవాలని సిబ్బందికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికిఅదనపుకమాండెంట్ ఎ.అంజయ్య,అసిస్టెంట్ కమాండెంట్ లు యస్. శ్రీధర్ రాజా, వేణుగోపాల్ రెడ్డి ,ఆర్ఐ లు ,ఆర్.ఎస్. ఐ లు మరియు బెటాలియన్ పోలీస్ సిబ్బంది అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







# ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలందించారు





## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి/

ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నాల్గవ వర్ధంతి సభను ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తు కోసం కొణిజేటి రోశయ్య ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సీపీఎం కూటమి అభ్యర్థులను గెలిపించండి ..సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎర్ర శ్రీనివాసరావు పిలుపు




అక్షర కలం/పాలేరు:

తిరుమలాయపాలెం మండల సిపిఎం ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం గజ్జల వెంకటయ్య భవనాల జరిగింది యొక్క సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎర్ర శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న బిఆర్ఎస్ సీపీఎం కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అందుకు కార్యకర్తలు అందరూ కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు గ్రామాలలో ఇంటింటికి తిరిగి మన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎస్.డిబసీరుద్దీన్ పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తుళ్లూరు నాగేశ్వరరావు నిరసన వెంకటేష్ కూల్చలం స్వామి గోపోజు రవి కొమ్ము శంకర్ కొమ్ము నాగేశ్వరరావు కుమ్ము వెంకన్న పి ముత్తయ్య పాల్గొన్నారు.

# ఖమ్మంలో రెండు గంజాయి కేసుల్లో శిక్షలు..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఖమ్మం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఉమాదేవి రెండు కేసుల్లో గంజాయి నిందితులకు 20 , 10 సంవత్సరాల పాటు జైలు శిక్షలతోపాటు రూ. లక్ష చొప్పున జరిమానా విధిస్తూ తీర్పున గురువారం వెలువరించారు. వివరాల్లోకి వెళితే..గంజాయి నిందితుడికి 20 సంవత్సరాల శిక్ష ..ఖమ్మం పట్టణం వరంగల్ క్రాస్ రోడ్డులో రాజస్థాన్‌కు చెందిన నిందితుడు 22.150 కేజీల గంజాయిని 2024 జనవరి 9న తరలిస్తున్న క్రమంలో డీటీఫ్ సీఐ విజేందర్ టీమ్ పట్టుకున్నారు. ఖమ్మం పట్టణ ఎక్సైజ్ స్టేషన్‌లో ఎస్సై సందీప్‌రావు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఎక్సైజ్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి, చంద్రమెహన్, సరితలు పూర్తి స్థాయిలో విచారణ జరిపి చార్జీషట్ వేశారు.ఈ కేసులో ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఉమాదేవి నిందితుడికి 20 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. నిందితుడు రాజస్థాన్‌కు చెందిన బాగ్ చంద్ బైర్వా (31) అనే వ్యక్తికి ఈ శిక్ష విధించారు.మరో కేసులో ఇద్దరికి పదేళ్ల జైలు శిక్ష..ఖమ్మం పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలో బైక్‌పై 7 కేజీల గంజాయిని సూర్యపేట్‌కు తరలిస్తున్న నలుగురిని 2022 ఏప్రిల్ 10న వేణుగోపాల్, సీఐ రాజు పట్టుకున్నారు. ఈ కేసులో కానుకుర్తి సాయి నవీన్, నేరేళ్ల శ్రీరాములు అనే ఇద్దరికి గురువారం ఖమ్మం ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఉమాదేవి పది సంవత్సరాల జైలు శిక్ష రూ. లక్ష జరిమానా విధించారు. ఈ కేసులో మారుశ్వర్‌రావు, బట్టు హరీష్‌లు నేటికి పరారీలో ఉన్నారు.రెండు కేసుల్లో 20,10 సంవత్సరాల పాటు శిక్షలు పడడం పట్ల ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ కేసు సంబంధించిన సిబ్బందిని అభినందించారు.

## ఖద్దరు బట్టల కరెన్సీ రాజకీయాలను ఓడించండి

అక్షర కలం/ భద్రాచలం



చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఎన్నికల ప్రచార ప్రారంభ సమావేశన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి కొండా చరణ్ హాజరయ్యారు ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పదవికి బిఎస్పీ బలపరిచిన అభ్యర్థి అయిన గుర్రాల దుర్గాభవాని,కి ఎన్నికల గుర్తు కత్తెర గుర్తు వచ్చిందనీ చర్ల మేజర్ లోని ప్రజలు మీ అమూల్యమైన ఓట్లను కత్తెర గుర్తుపై వేసి బహుజన ఉద్యమ నాయకురాలైన గుర్రాల దుర్గ భవాని,నీ అత్యధిక మెజారిటీతో మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ గా గెలిపించాలని కోరారు ఖద్దరు బట్టల కరెన్సీ రాజకీయాలను ఓడించాలని సర్వ సమానత్వ%శీ% గల సుపరిపాలన అందిచగల బీఎస్పీ కి అధికారం ఇవ్వలని గుర్రాల దుర్గ భవాని, గెలుపు చర్ల మేజర్ పంచాయితీ అభిహృద్ధికి మలుపుఅని అన్నారు ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అన్ని హామీలను అమలు చేస్తాం అని ప్రజా క్షేమం పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు

# వైద్య ఆరోగ్య పర్యవేక్షణతో సమీక్ష సమావేశం



అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

ఐ డి ఒ సి కార్యాలయంలో జిల్లాలోని వైద్య ఆరోగ్య పర్యవేక్షకులతో సమీక్ష సమావేశంను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూఎన్సీడీ ఆన్లైన్ హెచ్ఐ ఎం ఎస్ ఆన్లైన్ తదితర అన్ని ఆన్లైన్ ప్రోగ్రామ్‌లను క్రమం తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు.జిల్లాలో జరుగుతున్న కాన్పులు, క్షయవ్యాధి నియంత్రణ, కుష్ఠు వ్యాధి కార్యక్రమాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీఎచ్సీ వారీగా సమీక్షించారు.ప్రతి పిఎచ్సీ స్థాయిలో సమీక్ష సమావేశాలను నెలలో రెండు సార్లు నిర్వహించాలని సూచించారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటల తర్వాత సమీక్ష సమావేశం నిర్వహించాలని, ఉదయం ఓపి సేవలను పూర్తిగా నిర్వహించాల్సిందిగా తెలియజేశారు.ప్రతి నెల మూడవ వారంలో శ్రమదానం ద్వారా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పనికిరాని వస్తువులను ముగ్గురు సభ్యుల కమిటీ ద్వారా పరిశీలించి తొలగించాలని సూచించారు.స్కూళ్లు కాలేజీలలో వైద్య శిబిరాలు నిర్వహించి, వాటికి సంబంధించిన రిపోర్టులను సమయానికి పంపించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ మాత–శిశు సురక్ష కార్యక్రమాలు,కుటుంబ నియంత్రణ కార్యక్రమాలుపై సమీక్షించారు.ఐడీఎస్పీ ప్రోగ్రామ్ ఆఫీసర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ,అన్ని వివరాలను సకాలంలో నమోదు చేయాలని, క్షయవ్యాధిగ్రస్తులను గుర్తించి తగిన చికిత్స అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, డిప్యూటీ డీఎం హెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మి, ఐడీఎస్పీ ప్రోగ్రామ్ ఆఫీసర్ పుల్లారెడ్డి, పాల్గొన్నారు.

# ఆకర్షనీయంగా ఉన్నాయి.. చైతన్య ప్రిన్సిపాల్ గోపాల్ ..

అక్షర కలం /భద్రాచలం

సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ఈ ప్రదేశంలో నేటి తరం గిరిజన బాల బాలికలకు తాతల కాలంలో ఆచరించిన గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, పాతకాలపు వస్తువులను గిరిజన మ్యూజియంలో పొందుపరచడంతో పర్యాటకులకు చాలా ఆకర్షణీయంగా ఉన్నాయని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ గోపాల్ అన్నారు. గురువారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను భద్రాచలంలోని రాజుపేట కాలనీలో ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల బాల బాలికలు రెండువందల యాభై మంది మరియు పన్నెండు మంది ఉపాధ్యాయునీలు సందర్శించి మ్యూజియంలో పొందుపరిచిన గిరిజనుల అన్ని కళాఖండాలను క్లుప్తంగా తిలకించి మ్యూజియం ప్రాంగణంలోనే భోజన కార్యక్రమాలు ముగించుకొని, చిన్నపిల్లలు సరదాగా మ్యూజియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రీడాస్థలంలో ఆటలు ఆడుకున్న అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం బాల బాలికలకు తెలిసే విధంగా కళాఖండాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటి యొక్క చరిత్రను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలుగులో ముద్రించి ప్రదర్శించడం వలన విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగతమైందని, మ్యూజియంలో మాత్రం గిరిజనులకు సంబంధించిన స్పష్టమైన సమాచారం విద్యార్థులకు తెలిసే విధంగా మ్యూజియం నిర్వహకులు ప్రతి అంశం తెలియజేయడం చాలా బాగుందని అన్నారు. పాఠశాలలకు మ్యూజియం సందర్శనకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా అవకాశం కల్పించి విద్యార్థులకు ఆటవీడుపుగా ఇటువంటి సందేశాలు ఉన్న గిరిజన కళాఖండాలు చూపెట్టడం వలన వారిలో మేధాశక్తి పెరిగి గిరిజన సంస్కృతి సాంప్రదాయాల గురించి పూర్తిస్థాయిలో తెలుసు కుంటారని అలాగే పాతతరం గిరిజనులు వాడే పనిముట్లు, ఆదివాసి గిరిజనుల సంస్కృతి భాష మరియు గిరిజనుల వేషధారణ కనుమరుగు కాకుండా కోయ భాషను పి ఓ రాహుల్ నేర్చుకొని భాష యొక్క అంతర్యాన్ని గిరిజనులు మరిచిపోకుండా అందరూ ఆచరించే విధంగా ఆయన చేస్తున్న కృషికి మా పాఠశాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అలాగే మ్యూజియం ప్రాంగణంలో ఉన్న పాతకాలపు ఇండ్లు వాతావరణం చాలా ప్రశాంతంగా ఉందని పిల్లలు వారు తెచ్చుకున్న భోజనాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఒకరికొకరు సంతోషాన్ని పంచుకుంటూ భోజన కార్యక్రమాలు ముగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణలత పాఠశాల ప్రైమరి ఇంచార్జ్, కోఆర్డినేటర్ మాధవి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ స్వతంజలి, ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, రేణుక, పూజిత, వెంకటేశ్వరి, స్వాతి, సుప్రియ, సంధ్య మరియు మ్యూజియం నిర్వహకులు మాధవి, చలపతిరావు మరియు బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.



## రోశయ్య సేవలు చిరస్మరణీయం



(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,04)

నారాయణపేట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్, కలెక్టరేట్ ఏ.వో. శ్రీధర్, డిపిఆర్ఓ రషీద్, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేదిక్ మాథ్స్ పోస్టర్ - వర్క్‌బుక్స్ ఆవిష్కరించిన కలెక్టర్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,04)



నారాయణపేట: నారాయణపేట జిల్లాలో జరుగుతున్న "చదువుల పండుగ" కార్యక్రమం కింద, విద్యార్థుల గణాంక సామర్థ్యాలను పెంపొందించే లక్ష్యంతో అమలు చేస్తున్న వేద గణితం / సూపర్ మాథ్స్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్- వర్క్‌బుక్స్ ను గురువారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ, "వేదిక్ మాథ్స్ కార్యక్రమాన్ని మరింత సమగ్రంగా, ఫలితాల దిశగా అమలు చేయాలి. ఇందుకు పాఠశాలల ఉపాధ్యాయులు కూడా చురుకైన భాగస్వామ్యం చూపించి, విద్యార్థులను నిరంతరం ప్రోత్సహించాలని" ఆమె సూచించారు. కాగా ఈ ప్రోగ్రామ్ ద్వారా జిల్లాలోని ఎంపిక చేసిన 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 4,407 మంది విద్యార్థులకు వేగవంతమైన గణన, లాజికల్ థింకింగ్, ప్రాథమిక గణిత నైపుణ్యాల పటిష్ఠతపై 90 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని వేదిక్ మాథ్స్ ఆధారంగా రూపొందించిన ఈ పాఠ్యాంశం విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు పోటీ పరీక్షల పట్ల కూడా అవగాహన కల్పించడం జరుగుతుంది. జిల్లాలో ఎంపిక చేసిన కోస్గి, మద్దూరు, గుండుమల్, కొత్తపల్లె మండలాల్లో ఈ కార్యక్రమం అమలు చేయబడుతుందనీ, వేద గణితం ద్వారా త్వరిత గణన నైపుణ్యాల పెంపు, ప్రతి పాఠశాలలో ప్రత్యేక శిక్షణ తరగతులు, లెక్కలపై భయాన్ని తొలగించి విశ్వాసం పెంచడం, ప్రాథమిక గణిత మూలభూతాలను సులభ పద్ధతులతో నేర్పడం, విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యాల అభివృద్ధి, "చదువుల పండుగ" లో భాగంగా ప్రారంభమైన ఈ వేదిక్ మాథ్స్ ప్రోగ్రాం, నారాయణపేట విద్యార్థుల్లో లెక్కల వేగం, ఖచ్చితత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా కీలక పాత్ర పోషించనుందని ఏ ఎం ఓ విద్యాసాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ సంచిత్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ శ్రీ ప్రణయ్ కుమార్, సరోజినీ స్మార్ట్ లర్నింగ్ ప్రతినిధులు మురహరి దోసల, నిహారిక పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణను పారదర్శకంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నామినేషన్ కేంద్రం తనిఖీ**



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మూడవ విడత నామినేషన్ల స్వీకరణను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి మండలం, గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ లో ఏర్పాటు చేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రంలో నోటిఫికేషన్, నామినేషన్ వేసేందుకు వచ్చే వారికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు రూపొందించిన ఫ్లెక్సీ బ్యానర్, ఆ క్లస్టర్ పరిధిలో గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు, డిజిటల్ క్లాక్, తదితర వివరాలను రిటర్నింగ్ అధికారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. కుల ధ్రువీకరణ పత్రం డిక్లరేషన్ లో తీసుకున్న పక్షంలో నామినేషన్ల పరిశీలన సమయం వరకు ఒరిజినల్ కులధృవీకరణ పత్రం సమర్పించే విధంగా చెప్పాలని తెలిపారు. కాగా ఒరిజినల్ కుల దృవపత్రాన్ని సమర్థిస్తున్నారని రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ కు బదులిచ్చారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఏవైనా సందేహాలు వస్తే ఆర్డీవో లేదా పై అధికారులతో నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జై. శ్రీనివాస్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, తహసిల్దార్ నరేందర్, ఎంపీడీవో స్వర్ణలత, తదితరులు ఉన్నారు.

## మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4

: రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు - 2025 ప్రక్రియలో భాగంగా గురువారం సిద్దిపేట జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హైమావతి చేర్యాల మండలంలోని ముస్యాల క్లస్టర్, కొమురవెల్లి మండలం కిష్టంపేట క్లస్టర్, కుకునూరు పల్లి మండలం కుకునూరు పల్లి క్లస్టర్, కొండపాక మండలం దుద్దేడ క్లస్టర్ లో మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముస్త్యాల క్లస్టర్ లో వీరన్న పేట, ముస్త్యాల, చుంచన కోట కిష్టంపేట క్లస్టర్ లో కిష్టంపేట, లెనిన్ నగర్, మరి ముస్త్యాల కుకునూరు పల్లి క్లస్టర్ లో కుకునూరు పల్లి, బొబ్బాయి పల్లి, ముద్దాపూర్, రామచంద్రపూర్ మరియు కొండపాక మండలం దుద్దేడ క్లస్టర్ లో దుద్దేడ, బందారం, దర్గా గ్రామాల నామినేషన్ స్వీకరిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి అనుసరిస్తూ జిల్లాలో 3 విడత నామినేషన్ ప్రక్రియ 9 మండలాల్లో జరుగుతుందని ఆయా క్లస్టర్ లలో నామిని అభ్యర్థులు తాకిడి ఎక్కువ ఉన్నందున అధికారుల ఏర్పాట్లు సరిగ్గా లేనందున అసహనం వ్యక్తం చేశారు. ఎక్కువ మంది అభ్యర్థులు ఉంటే టోకెన్ ఇచ్చి లైన్ లలో ఉంచాలని



పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. అర్ఓ, ఏఅర్ఓ రెండు కౌంటర్ లు పెట్టుకుని నామినేషన్ లు తీసుకోవాలని సూచించారు. 100మీటర్ల పరిధిలో క్లస్టర్ చుట్టూ ఎక్కువ మంది గుమిగూడకుండ నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతించాలని పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నామిని అభ్యర్థులు గుంపులుగా వచ్చి నామినేషన్ వేయకూడదని అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం దేవరకొండ

**-ఈనెల 6న సీఎం రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు**

**-ప్రజా ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తుంది**

**-గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో తండాలలో అభివృద్ధి కుంటుపడింది..కనీసం మంచినీళ్లు ఇవ్వలేదు**

**-కాళేశ్వరం లేకున్నా కోటి 50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించాం**

**- ఎస్ ఎల్ బి సి అధునాతన టెక్నాలజీతో నిర్ణీత గడువులో పూర్తి చేస్తాం**

**-బిఆర్ఎస్ హయాంలో కనీసం రేషన్ కార్డు ఇవ్వాలన్న మనసు వారికి రాలేదు**

**-మేము రేషన్ కార్డుతో పాటు సన్నబియ్యం ఇస్తున్నాము**

**-యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లాంటి గొప్ప కార్యక్రమాలు చేపడుతున్నాం**

**-పేద వారికి బాసటగా నిలిచే ప్రభుత్వంగా మాది**





**- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా పాలన సాగుతుంది**

**-దేవరకొండను దత్తత తీసుకోవాలని, ఎమ్మెల్యే బాలు నాయక్, నేను సీఎంను కోరతాం**

**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

ఈనెల 6న నల్లగొండ జిల్లా దేవరకొండలో ప్రజా పాలన..ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన జరగనుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. గురువారం ఆయన నల్లగొండ జిల్లా దేవరకొండలో స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణంతో పాటు,సభా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రజలు కూర్చునేందుకు సరిపడా కుర్చీలు,వచ్చిన వారికి త్రాగునీరు లాంటి కనీస ఏర్పాట్లు అన్ని పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. మెయిన్ డయాస్ తో పాటు సభ కోసం చేస్తున్న తాత్కాలిక నిర్మాణ ఏర్పాట్లలో పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్లగొండ జిల్లా దేవరకొండ పర్యటన విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనీ 12 నియోజకవర్గాల్లో అత్యంత వెనుకబడిన ప్రాంతం దేవరకొండ అని మంత్రి పేర్కొన్నారు. ఈనెల 6న ప్రజా పాలన,ప్రజా విజయోత్సవాలలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారనీ పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నదనీ, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో తండాలలో అభివృద్ధి కుంటుపడిందనీ..కనీసం మంచినీళ్లు ఇవ్వలేదనీ మండిపడ్డారు. కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై పెట్టిన శ్రద్ధలో కొంచెం పెట్టినా ఎస్ ఎల్ బి సి పూర్తయ్యేదని అన్నారు. 10ఏళ్లు పట్టించుకోలేదని,ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఎస్ ఎల్ బి సి పనులు తిరిగి ప్రారంభించామని తెలిపారు. దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగి 8మంది ప్రాణాలు కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. అత్యంత అధునాతన టెక్నాలజీతో ఎస్ ఎల్ బి సి సొరంగం నిర్మాణ పనులు పూర్తి చేసి నిర్ణీత గడువులోగా గ్రావిటీ ద్వారా నల్లగొండకు నీటికి తీసుకువస్తామని చెప్పారు. నక్కల గండి, దిండి ప్రాజెక్టులు పూర్తి చేసి కృష్ణా నీటిని నింపుతామని, భూగర్భ జలాలు పెంచుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ లేకున్నా కోటి 50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించామన్నారు. సుందిల్ల, అన్నారం, మేడిగడ్డ లో నీటిని నిల్వ చేస్తే కూలిపోయే ప్రమాదం ఉందని ఎన్ డి ఎస్ ఏ తెలిపిందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతే కాకుండా..బిఆర్ఎస్ హయాంలో కనీసం రేషన్ కార్డు ఇవ్వాలన్న మనసు వారికి రాలేదనీ, మేము హామీ ఇవ్వకున్న మేము రేషన్ కార్డుతో పాటు సన్నబియ్యం ఇస్తున్నామనీ, ఒకే ప్రాంగణంలో 3వేల మంది విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అభ్యసించేలా ఒక్కో నియోజకవర్గంలో 200 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 20వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లాంటి గొప్ప కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు ఆర్టీసీకి 8వేల కోట్లు చెల్లిందని అన్నారు. పేద వారికి బాసటగా నిలిచే ప్రభుత్వంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా పాలన సాగుతుందనీ, కొడంగల్ లాగానే వెనుకబడిన దేవరకొండను దత్తత తీసుకోవాలని, ఎమ్మెల్యే బాలు నాయక్, తాను ముఖ్యమంత్రిని కోరతామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.



# శ్రీనగర్‌కాలనిలో అయ్యప్ప పడిపూజ..




నల్లగొండ అక్షర కలం

పట్టణంలోని శ్రీనగర్‌కాలనిలో గురు వారం బాలరాజు, మనోహర్ గురుస్వాములు ఘనంగా అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు వినోద్‌కుమార్ %-%ప్రీతి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడం విశ్వ ప్రసాద్ గురు స్వామి, బండారు వెంకటేశ్వర్లు,సోమా వెంకటేశ్వర్లు, పద్మావతి,చొక్కారపు మాధవి, వెంకన్న, ఆద్య , శ్రీ వాగ్దేవి, మిరియాల నిర్మల, దేవేందర్, గుమ్మడవెల్లి ధనయ్య, డాక్టర్ కజ్జం సందీప్ , మంతెన మాధవి, పద్మ, వెన్నెల, సాయి నిఖిల్ , యామ కవిత, తోట సంధ్య, రాధిక, లక్ష్మమ్మ , భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా దత్త జయంతి



నల్లగొండ అక్షర కలం

పట్టణంలోని శివాజీ నగర్ షిరిడి సాయిబాబా మందిరం నందు దత్త జయంతి గురువారం ఆలయ ప్రధాన పూజారి శనగల మురళీధర్ శర్మ పండ్ల రసాలతో, విభూది చందనంతో అభిషేకం నిర్వహించి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎనుగుల లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ మందడి మధుసూదన్ రెడ్డి, దాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, పూజారి సుబ్రహ్మణ్య శర్మ, అనంత రామ శర్మ, బిఫిన్ పాండే, మురారి శెట్టి సత్యనారాయణ, జగిని వెంకన్న, గుండా కోటప్ప, గోవింద రెడ్డి, విద్యాసాగర్, భీష్మాచారి, గోలి విజయ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 12వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన నాయి బ్రాహ్మణులు

## జంపుల గాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ 04 డిసెంబర్ అక్షర కలం

మిర్యాలగూడ పట్టణంలోని చెందిన నాయి బ్రాహ్మణుడు జంపుల గాలయ్య అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్, నూకల వేణుగోపాల్ రెడ్డి తో కలిసి వారి స్వగృహానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో 12వేల రూపాయల ఆర్థిక సహాయంను సంఘ సభ్యులు ద్వారా కుటుంబ సభ్యులకు అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారి కుటుంబానికి అండగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎల్లప్పుడు ఉంటుందని అధైర్యం చెందవద్దని మనోధైర్యాన్ని కల్పించారు.వారి వెంట గౌరవ అధ్యక్షులు వెలిజాల హనుమంతు పట్టణ అధ్యక్షులు రాయించు నర్సింహా, గోలి గిరి, నాగవెల్లి గిరి, కామోజీ వెంకన్న, ఆర్కపల్లి సత్య నారాయణ, ఆలగడప కిట్టు పాలొగొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీని పర్యవేక్షించిన కలెక్టర్

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,04)

నారాయణపేట: గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి పంపిణీని కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని శ్రీ దత్త బృందావన్ బీఈడీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. జిల్లాలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే కోస్గి, కొత్తపల్లి, గుండుమల్, మద్దూర్ మండలాలలోని అన్ని గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక కోసం అవసరమైన బ్యాలెట్ పేపర్లు, బాక్సులు, ఇతర సామాగ్రి అన్ని సరిగ్గా ఉన్నాయా లేదా అని కలెక్టర్ సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ ల ఎన్నిక కోసం, వార్డు సభ్యుల ఎన్నిక కోసం ముద్రించిన బ్యాలెట్ పేపర్లను కలెక్టర్ పరిశీలించారు. అదే విధంగా రెండు, మూడో విడత ఎన్నికల కోసం సిద్ధం చేస్తున్న బ్యాలెట్ బాక్స్ లను ఆమె పరిశీలించి, ఇంకా ఏమైనా అవసరమైతే తెప్పించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ఎస్ డి సి రాజేందర్ గౌడ్, డిపిఓ సుధాకర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, మద్దూరు, గుండుమల్ ఎంపీడీవోలు పాల్గొన్నారు.




# అటవీ భూముల ఆక్రమణ ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దు..

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

పోడు భూములలో 11 కేవి లైన్ ఇన్సులేషన్ కు ప్రతిపాదనలు

వైల్డ్ లైఫ్ సంరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

కోతుల సమస్య పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలి

అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





జిల్లాలోని అటవీ భూముల ఆక్రమణకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పష్టం చేశారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి కాల్వల నిర్మాణానికి అవసరమైన అటవీ భూముల సేకరణ నిమిత్తం అటవీ శాఖకు ప్రత్యామ్నాయ భూ కేటాయింపు కోసం గిరిజన కార్పోరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న 100 ఎకరాలు బదిలీ చేసేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. భూమిని గుర్తించి 15 రోజులు గడిచినప్పటికీ ఎటువంటి పురోగతి లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన కార్పొరేషన్ సొసైటీ భూములకు సంబంధించి ప్రత్యేకంగా సర్వేయర్ లను కేటాయించి భూముల సర్వే వెంటనే చేపట్టాలని, సోమవారం నాటికి 100 ఎకరాల భూమి సిఏ కోసం బదలాయింపు ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. పోడు భూముల పట్టా పొందిన కొంత మంది రైతులను మభ్యపెట్టి సమీపంలో ఉన్న అటవీ భూముల ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుతుందని, రెవెన్యూ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఇంచు అటవీ భూమి కూడా అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వైల్డ్ లైఫ్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అటవీ జంతువులను వేటాడితే 25 వేల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. పోడు భూముల పట్టా ఉన్నవారు ఎవరైనా అడవి జంతువుల వేటకు పాల్పడిన, అటవీ భూముల ఆక్రమణకు ప్రయత్నించిన గతంలో జారీ చేసిన పట్టా రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ ప్రాంతంలో పోడు భూములలో 11 కేవి లైన్ లలో ప్రాధాన్యత క్రమంలో ఇన్సులేట్ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. నీలాద్రి అర్బన్ పార్క్ పక్కన ఉన్న సింగరేణి కాలరీస్ బ్లాస్టింగ్ సమయంలో జింకలు పార్క్ కాంపౌండ్ దూకి రోడ్డు పైకి వచ్చి ప్రమాదాల బారిన పడుతున్నాయని, పార్క్ కాంపౌండ్ వాల్ ఎత్తును వీలైనంత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ఎఫ్.ఆర్.ఓ. దగ్గర ఉండి అవసరం మేరకు నిర్మాణ పనులు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. నీలాద్రి, వెలుగుమట్ల, పులిగుండాల అర్బన్ పార్క్ లను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. యువత, పిల్లలను ఆకర్షించేలా అర్బన్ పార్క్ లో జంతువులను ఏర్పాటు చేయాలని అన్నారు. నైట్ సఫారీ ఏర్పాటు అవకాశాలు పరిశీలించాలని అన్నారు.అటవీ ప్రాంతంలో జరిగే నిర్మాణాలలో తప్పని సరిగా డ్యూరబుల్ పరికరాలు వినియోగించాలని అన్నారు. గ్రామం నుంచి కలెక్టర్ క్యాంపు కార్యాలయం వరకు కోతుల సమస్య ఉందని అన్నారు. రోడ్డుపై ఎక్కడ కూడా కోతులకు ఆహార పదార్థాలు ఇవ్వవద్దని, దీనికి సంబంధించి అవగాహన కార్యక్రమాలు, బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. లిజిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ గిరిజనులు సాగుచేసే భూములకు ప్రభుత్వం అందించిన పోడు పట్టాలు ఎట్టి పరిస్థితుల్లో విస్తరించడానికి వీలు లేదని, పొడుపట్టాల్లో సమీపంలో ఉన్న అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ భూముల బండ్ లపై ఉపాధి హామీ క్రింద గచ్చకాయ ప్లాంటేషన్ చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రతి జిల్లా నుంచి వెట్ ల్యాండ్ లను గుర్తించి వాటి సంరక్షణకు నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొదటి విడత చింతకాని మండలంలో తుమ్మలమ్మ చెరువు వద్ద వెట్ ల్యాండ్ గుర్తించామని, దీని సంరక్షణకు నోటిఫికేషన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారురెండవ విడతలో జిల్లాలో కనీసం 100 వెట్ ల్యాండ్ గుర్తించి నోటిఫికేషన్ జారీ చేయాలని, వెట్ ల్యాండ్ వద్ద ఎక్కడైనా పర్యాటకంగా అభివృద్ధి చేయాలంటే 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ వస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వెట్ లాండ్స్ లను ప్రభుత్వ శాఖలకు, అసైన్మెంట్ కు కేటాయించిన వివరాలను గ్రామాల వారీగా అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, వ్యవసాయ, హార్టికల్చర్, అగ్నిమాపక, విద్యుత్, మైన్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పంచాయతీ రాజ్, గ్రౌండ్ వాటర్, సింగరేణి అధికారులు, తహసిల్దార్ లు, ఎఫ్ఆర్ఓలు, అధికారులు పాల్గొన్నారు.

# రేగళ్లపాడు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సర్పంచ్ అభ్యర్థిగామెచ్చు దేవరాజు...



అక్షర కలం/ సత్తుపల్లి

సత్తుపల్లి మండలం రేగళ్లపాడు పంచాయతీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ బలపరిచిన అభ్యర్థి మెచ్చు దేవరాజు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్, డివిజన్ నాయకులు కొరసా వెంకటేష్, మెచ్చు నాగేష్, జవ్వాజి భద్రమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆహార శుద్ధి రంగంలో నిపుణుల కొరత పరిష్కారానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?

ప్రత్యేక శిక్షణ, సాంకేతికతల వినియోగం వివరాలు తెలపండి

లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర సహాయ మంత్రి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఆహార శుద్ధి రంగంలో నైపుణ్య లోటును పూరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని, కేవలం మూడు శాతం కార్మికులకు మాత్రమే ప్రత్యేక శిక్షణ ఉన్న నేపథ్యంలో..సాంకేతికతల వినియోగ వివరాలు తెలపాల్సిందిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా..ఈ అంశాన్ని లేవనెత్తగా కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల సహాయ మంత్రి రవ్ నీత్ సింగ్ బిట్టూ గురువారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

**ఎఫ్ఐసీఎస్ఐ ద్వారా చర్యలు..**

నైపుణ్య శిక్షణ కోసం ఫుడ్ ఇండస్ట్రీ కెపాసిటీ అండ్ స్కిల్ ఇనిషియేటివ్ ( ఎఫ్ఐసీఎస్ ఐ), జాతీయ నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక మంత్రిత్వ శాఖ ద్వారా సెక్టర్ స్కిల్ కౌన్సిల్ ఆమోదించిన 60 విభాగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.

**సాంకేతిక సంస్థలతో కలిసి 2.72 లక్షల మందికి శిక్షణ సర్టిఫికెట్లు**

ఎఫ్ఐసిఎస్ఐ విద్య, సాంకేతిక సంస్థలతో కలిసి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కేంద్ర సహాయ మంత్రి పేర్కొన్నారు. 2015-16 నుంచి ఇప్పటివరకు 2.72 లక్షల మందికి శిక్షణ అందించి సర్టిఫికెట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఇంకా.. 2.60 లక్షల మంది పిఎంకెవివై ద్వారా..విద్యాసంస్థలు, ఆహార శుద్ధి కేంద్రాల్లో శిక్షణ పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.

**ప్రమాణాలు పాటించే యూనిట్లకు ప్రాధాన్యం**

ఎన్ఐఎఫ్ టియం - తంజావూరు 110కంటే ఎక్కువ టెక్నాలజీలు అభివృద్ధి చేయగా ఇప్పటికే 75కు పైగా , కుంఢ్లీ 52 సాంకేతికతలను పరిశ్రమలకు, స్టార్టప్ లకు అందజేసినట్లు పేర్కొన్నారు.

# ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు.

ఇల్లందు /అక్షర కలం.

బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే%ఉ% నియోజకవర్గ ఇన్చార్జి భానోత్ హరిప్రియ ఆధ్వర్యంలో రొంపేడు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కి చెందిన సుమారు 50 కుటుంబాలు గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గులాబి పార్టీలోకి చేరిన వారికి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగ



ఆహ్వానించారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీకి చెందిన రొంపేడు మాజీ సర్పంచ్ అజ్మీర శంకర్, అజ్మీర పార్వతి, వార్డు సభ్యులు భానోత్ దుగ్యా, బానోత్ పార్వతి, కిరణ్, రాంబాబు బలరాం, విజయ, సుక్కి పార్వతి శారద కిషన్, రాజు, దుగ్యా, బాలరాజు,వీరు, రవి ,రామచందర్ల తోపాటు న్యూ డెమోక్రసీ పార్టీకి చెందిన 50 కుటుంబాలు భారత రాష్ట్ర సమితి పార్టీలోకి చేరి గులాబీ తీర్థాన్ని పుచ్చుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి బిఆరెస్ పార్టీ శ్రీరామరక్ష లాంటిదని తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పాలనలో ప్రజలు అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధిని అందుకున్నారని తెలిపారు. తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ హయాంలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీని అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, మారుమూల పల్లెలకు కూడా తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహకారంతో డిఎంఎఫ్టి నిధుల ద్వారా నియోజకవర్గంలో ప్రతి మారుమూల పల్లె ప్రాంతాన్ని కూడా అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి ఆహ్వానం పలుకుతూ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా అహర్నిశలు కృషి చేయాలని తెలియజేస్తూ పార్టీలోకి ఆహ్వానించారు. ౧ ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ఇల్లందు మండల ముఖ్య నాయకులు మూడ్ హనుమ,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర భావ్ సింగ్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, ఇల్లందు మండల నాయకులు రాంబాబు,సోమన్న, గణేష భార్గవ్, ధనరాజ్, కిరణ్, హరియా పాల్గొన్నారు.

## శ్రీ పడమటి అంజన్న ను దర్శించుకున్నమాజీ ఎమ్మెల్యే చిట్టెం రామన్న:

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్, 04)



మక్తల్: పడమటి అంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా గురువారం ఉదయం శ్రీ పడమటి ఆంజనేయస్వామి వారిని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి దర్శించడం జరిగినది ఈ సందర్భంగా దేవాలయ ఈవో కవిత మరియు ఆలయ ధర్మకర్త ప్రాణేష్ ఆచారి పూజారులు రాఘవేంద్ర చారి అరవింద చారి మాజీ ఈవో రాఘవేందర్ వారిని ఘనంగా సన్మానించి ఆలయం లోపలికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు అనంతరం వారిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిన్నా హనుమంతు బిఆర్ఎస్ పార్టీ నాయకులు జుట్ల శంకర్, నరసింహారెడ్డి, శివారెడ్డి, ఈశ్వర్, యాదవ్ సాగర్, వన్నెకారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో నిశితంగా పర్యవేక్షించాలి పోలీస్ కమిషనర్..




**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ స్టేషన్ సెక్టర్ అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ తో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్త్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా.. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అన్నారు. మద్యం విక్రయాలు జరిపే బెల్ట్ షాపులను కట్టడి చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మహేష్, ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రుద్రాక్షపల్లి, గంగారాం, బేతుపల్లి నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలన్నారు.

# హెబ్రోన్ చర్చి పాస్టర్ ఎం భాగ్యమ్మ మృతదేహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.

**ఇల్లందు అక్షర / కలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మూడో వార్డులోని జిసిసి గోదాం ముందు ఉన్న హెబ్రోన్ ప్రార్థన మందిరం (చర్చిలోని) పాస్టర్ ఎం. భాగ్యమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దివంగత భాగ్యమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి రెండు నిమిషాలు మౌనం



పాటించారు. అనంతరం ఆమె భౌతిక కాయానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ఈ ప్రార్థన మందిరంలో వారు సేవలందించడం జరిగినదని వారు తెలిపారు. ప్రధాన మందిరం కు వచ్చిన వారందరినీ ఎంతో సౌమ్యంగా పలకరించుతూ దేవుడు పట్ల కృతజ్ఞతలు కలిగి ఉండాలని, హిత వాక్యాలు చెబుతూ మానవులు సమాజం పట్ల, సంఘము పట్ల, చిన్న పెద్ద ప్రజల పట్ల మర్యాదను, సత్ప్రవర్తనను కలిగి ఉండాలని బోధించే వారిని ఆయన తెలిపారు. భాగ్యమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చుతూ సానుభూతి సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు ఎర్రసంగి వెంకన్న, మాజీ వార్డు కౌన్సిలర్ ఎం.డి యాకూబ్, 2 వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే సలీం, కాంగ్రెస్ పార్టీ నేతలు చిన్నమల్ల రామకృష్ణ, తుపాకుల సైదులు, చంటి, మేడిపల్లి దాసు, సాతెల్ల గిరి, ఎస్కె సైదుమియా, దళిత రత్నం మేకల శ్యామ్ మాదిగ,షేక్ షమ్మీ,ఆలేడు చిన్ని, నరేష్, ఎం.డి. ఆరిఫ్, తదితరులు పాల్గొని కీర్తిశేషులు భాగ్యమ్మకు ఘన నివాళులర్పించారు.

# రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్‌లను జాగ్రత్తగా జారీ చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట అక్షర కలం**

జాజిరెడ్డిగూడెం, నాగారం ఎంపిడిఓ కార్యాలయంలలో స్టేజ్ 1,2 రిటర్నింగ్ అధికారులతో గురువారం పంచాయతీ సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలకు సంబంధించి కలెక్టర్





సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. మొదటి విడతఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు,సిబ్బంది కొరకు సంబంధితఎంపిడిఓ కార్యాలయంలో డిసెంబర్ 6 నుండి డిసెంబర్ 9 వరకు ఫెసిలిటీషన్ సెంటర్ ను ఏర్పాటు చేసి అన్ని మౌళిక వసతులు కల్పించాలని,పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి స్టేజి 1 ఆర్ ఓ లు 37 ఏ రిజిస్టర్ లో సర్వీస్ ఓటర్ల వివరాలు నమోదు చేయాలని,స్టేజి 2 ఆర్ ఓ లు 37 సి రిజిస్టర్ లో ఎన్నికలలో విధులు నిర్వహించే వారి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు.ఫారం -14 తో పాటు సరైన సర్టిఫికెట్స్ జతపరిస్తే మార్కుడ్ కాపీ లో మార్క్ చేసి పోస్టల్ బ్యాలెట్ మొదటి నుండి వరస క్రమంలో జారీ చేయాలని సూచించారు. రిటర్నింగ్ అధికారులు సంబంధిత గ్రామ పంచాయతీ లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి అన్ని మౌళిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని అలాగే పోలింగ్ తరువాత ఓట్లను కౌంటింగ్ చేయుటకు తగ్గిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాజిరెడ్డి గూడెం మండలంలో 17 గ్రామ పంచాయతీ లకు 64 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారని, 152 వార్డ్ లకు 343 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని అలాగే నాగారం మండలంలో 14 గ్రామ పంచాయతీ లకు 48 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారని, 132 వార్డ్ లలో 4 వార్డ్ లు ఏకగ్రీవం అయ్యాయని 128 వార్డ్ లకు 314 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని కలెక్టర్ కు ఎంపిడిఓ లు వివరించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ లు శ్రీకాంత్, హరి కిషోర్ శర్మ,ఎంపిడిఓ లు ఝాన్సీ, భీమ్ సింగ్, ఎంపిఓ లు గోపి, సుమలత రిటర్నింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# రవాణా శాఖకే వన్నె తెచ్చే "వెంకట పుల్లయ్య"

**- ఒకవైపు రోడ్డు భద్రతా.. మరో వైపు సమాజ సేవ**

**- అభాగ్యులకు అండగా వాహన తనిఖీ అధికారి**

**- పర్యావరణ పరిరక్షణ కోసం కృషి**

**అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి జిల్లా బ్యూరో:**

భద్రాద్రి కొత్తగూడెం: నేటి సమాజంలో అనుక్షణం రోడ్డు



ప్రమాదాలు తరచూ జరుగుతూ ఉంటాయి.. వీటిలో అధిక శాతం ప్రమాదాలు వాహన ఫిట్ నెస్ కూడా ఒక కారణం అవుతోంది. రోడ్డు భద్రత కోసం అనునిత్యం పరీక్షలు నిర్వహించి వాహనాలను పరీక్షిస్తూ.. రోడ్డు ప్రమాదాలు అరికడుతూ.. తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న సంగం వెంకట పుల్లయ్య సమాజ శ్రేయస్సు కోసం చేస్తున్న సేవలపై ప్రత్యేక కథనం.



**- సమాజ సేవలో వెంకట పుల్లయ్య**

- వాహనాల తనిఖీ అధికారి గా తన ఉత్తమ సేవలు అందించడమే కాక సమాజ శ్రేయస్సు కోసం పాటు పడే మహోన్నత వ్యక్తిత్వం గల వ్యక్తి సంగం వెంకట పుల్లయ్య. ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని బోడు మల్లే గ్రామంలో జన్మించిన ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రవాణా శాఖ లో వాహన తనిఖీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ సమాజ సేవలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. విధులు నిర్వహిస్తూనే పర్యావరణ పరిరక్షణకు, అభాగ్యులకు ఆపద్బాంధవుడిగా అండగా నిలుస్తున్నారు. విధులు నిర్వహిస్తూనే అధ్యాపకుడిగా పాఠాలు బోధించి, అలనాడు తెలంగాణ ఉద్యమం జరుగుతున్న తరుణంలో జే ఏ సీ చైర్మన్ గా ఉన్నా.. సమాజ శ్రేయస్సు కోసం అనుక్షణం పరి తపించేవారు అనడంలో సందేహం లేదు. వాహన తనిఖీ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించడమే కాక కష్టం అంటే చాలు.. అభాగ్యులకు ఆపద్బాంధవుడిగా అండగా నిలుస్తున్నారు. అతని సేవలు చూసి ప్రజలు అందరూ తనకు సలాం కొడుతున్నారు. ఇతని సేవలు నేటి వాహన ఇన్స్పెక్టర్ లకు ఆదర్శంగా నిలుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు సైతం అందించి నటించారు. లైసెన్స్ , ఆర్సీ తదితర అవసరాల నిమిత్తం ఆర్టీవో కార్యాలయానికి వచ్చే ప్రతీ ఒక్కరికి పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం అవసరం అని మొక్కలు సరఫరా చేయించి మరీ ప్రాముఖ్యతకి అవగాహన కల్పిస్తున్నారు. తన గురించి తెలిసిన ప్రతీ ఒక్కరూ అతని సేవలకు సలాం కొడుతున్నారు. అతని సేవలు గుర్తించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ చేతులు మీదుగా ఉత్తమ అధికారి గా అవార్డు తీసుకున్నారు.

# భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై 63 మంది వ్యక్తులపై కేసు నమోదు...

## సిద్దిపేట్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్

**అక్షర కలం, సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 4 :**

గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున, ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా సమావేశం నిర్వహించి, ఓటర్లను ప్రలోభానికి గురిచేసినందుకు సిద్ధిపేట జిల్లా భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో మొత్తం 63 మంది వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని సిద్దిపేట అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ గురువారం తెలిపారు.ఈ నెల మూడవ తేదీన ఉదయం అందిన నమ్మదగిన సమాచారం మేరకు, భూంపల్లి ఎస్సై హరీష్ తో పాటు సిబ్బంది



కానిస్టేబుల్ ప్రవీణ్, సంతోష్, మహిళా కానిస్టేబుల్ వినీత, హోంగార్డ్ తుకారంతో కలిసి తాళ్లపల్లి గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడి వద్దకు వెళ్లగా అక్కడ సుమారు ఉదయం 09:00 గంటల సమయంలో, తాళ్లపల్లి గ్రామస్తులు కొంతమంది ఒక సమావేశం నిర్వహించినట్లు గుర్తించామన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఒకే కులం నుండి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఐదుగురు వ్యక్తులు నీల ప్రభాకర్, గోపరి యాదగిరి, గోపరి కనకరాజు,గోపరి శ్రీకాంత్, వెల్పుల యేసులలో ఎవరైతే పెద్దమ్మ గుడి నిర్మాణానికి ఎక్కువ డబ్బులు ఇస్తారో, వారికి వారి కులస్తులు అందరూ ఓటు వేయాలని తీర్మానం చేయడానికి కులపెద్దమనుషులు మాట్లాడుకుంటున్నట్లు తెలియడంతోగ్రామ పంచాయితీ ఎన్నికలు జరుగుతున్నందున, ఎన్నికలు జరిగే అన్ని ప్రాంతాలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందనే నిబంధనలు ఉన్నప్పటికీ, గ్రామస్తులు ఎటువంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా సమావేశం నిర్వహించడం, మరియు ఓటు వేయడానికి డబ్బులు ఇవ్వాలనే అంశాన్ని చర్చించి, ఓటర్లను ప్రలోభానికి గురిచేయడం స్పష్టంగా చట్ట వ్యతిరేకం అని సబ్ ఇన్స్పెక్టర్ ఇచ్చిన సమోటో పిటిషన్ పై సమావేశంలో పాల్గొన్న కుల సంఘం పెద్దమనుషులు ఇద్దరు, ఐదుగురు సర్పంచ్ అభ్యర్థులు మరియు 56 మంది సభ్యులు సహా మొత్తం 63 మందిపై భూంపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగిందని ఏసీపీ తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం లేదా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే చర్యలను ఉపేక్షించేది లేదని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955